
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

ప్రభాత వార్త

బుధవారం 13, మార్చి 2024 16 పేజీలు

డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

## రాష్ట్రాన్ని శాసిస్తున్నా..

# నేనెవరికీ తలవంచను

ఖమ్మం, మార్చి 12, ప్రభాతవార్త ప్రతినిధి:

ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆరు గ్యారెంటీల పథకాలు అమలు లక్ష్యం దిశగా అడుగులు వేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను నేరవేర్చడమే తన ముందున్న కర్తవ్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వివరించారు. రాష్ట్రాన్ని ఉప ముఖ్యమంత్రి హోదాలో తాను శాసిస్తున్నానని ఎవరికీ తలవంచేవాడిని కాదని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో తనకు అవమానం జరిగిందని, చిన్నచూపు చూశారని వార్త కథనాలు వ్యాపించిన నేపథ్యంలో భట్టి తన అభిప్రాయాన్ని వెల్లడించారు. కావాలనే కొంతమంది చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని, తలవంచే మనస్తత్వం తనదు కాదని పేర్కొన్నారు. తన పని తాను చేసుకుంటూ ముందుకు వెళ్లడమే తన ముందున్న కర్తవ్యమని స్పష్టం చేశారు.

2 లో..



ఖమ్మం, ప్రభాతవార్త : ఖమ్మం కేంద్రంగా నర్సింగ్ కళాశాలల మాయజాలం పెట్రేగిపోతుంది. అమాయక విద్యార్థులే లక్ష్యంగా ఎంచుకొని ప్రభుత్వ సొమ్ముకు కన్నం వెస్తున్నారు. ఏడాదికి ఏడాది ప్రభుత్వ సొమ్ము కోట్లాది రూపాయలు తమ ఖాతాలోకి మళ్లించుకుంటున్నారు. పాత విద్యార్థులను కొత్త విద్యార్థులుగా అవతారం ఎత్తించి అడ్మిషన్ల నుంచి మొదలుకొని పరీక్షల్లో కాఫీ కొట్టి సర్టిఫికెట్ పొందే వరకు కొందరు యాజమానులు చాపకింద నీరులా చక్రం తిప్పుతున్నారు. పైకి పులిలా గాండ్రిస్తున్నా కొందరు యాజమానులు వారి చేసే ఆగడాలు పరిశీలిస్తే విస్తుపోవాల్సిందే.



# నర్సింగ్ కళాశాలల.. మాయాజాలం

బిఎస్సీ నర్సింగ్ కోర్సులకు తమ సంస్థ పెట్టిందే పేరుగా ప్రచారాన్ని కొనసాగిస్తూ కోట్లాది రూపాయలు సొమ్ము వెనకేసుకుంటున్నారు. నిబంధనలు పాటించకుండా కనీసం విద్యాబుద్దులు నేర్పే అద్యాపకులు కూడా లేకుండానే కళాశాల బోర్డులు ఏర్పాటు చేసుకొని అమాయక విద్యార్దులను సంపద కల్పించే ఉత్పత్తి దారులుగా మలుచుకుంటున్నారు. జిల్లా కేంద్రంలోని మామిళ్లగూడెం వెళ్లే మార్గంలోని రైల్వే అండర్‌బ్రిడ్జి సమీపంలో ఉన్న ఓ కళాశాల యాజమాన్యం నిర్వహిస్తున్న తీరు పలు అనుమానాలకు తావునిస్తునా న్నయి. విద్యార్దులకు కనీసం త్రాగేందుకు నీళ్లు ఉండవు. కూర్చునేందుకు బెంచీలు సరిఫడా ఉండవు. పాఠాలు బోదించే ఉపాధ్యాయులు సరిఫడా ఉండరు. విద్యార్దులకు కావాల్సిన వసతి సౌకర్యాలు దరిదాపుల్లో కూడా కనిపించవు. కాలేజి స్ధాపించాలంటే ప్రభుత్వ నియమ నిబంధనలు చాన్‌తాండంతా లిస్టు

2వ పేజీలో...

- ప్రభుత్వ సొమ్ముకు కన్నం
- విద్యార్థులు లేకున్నా ఉన్నట్లు తప్పుడు లెక్కలు
- మేనేజ్‌మెంట్ కోటా పేరుతో టోకరా
- విచారణ జరిగితే గుట్టు రట్టే

2వ పేజీలో...



# గోదా"వర్రీ"లేకుండా!

## తెరపైకి రిటైనింగ్ వాల్

- ప్రాథమికంగా రూ.500ల కోట్లతో..
- దశల వారీగా నిధులు ?
- రామాలయం ప్రగతికి స్థల సేకరణ
- ఆటంకాలు లేకుంటే ప్రగతి బాటలో భద్రగిరి

ప్రభాతవార్త, భద్రాచలం : భద్రాచలం ఏజెన్సీకి వరద ముంపు నుంచి రక్షించేందుకు ప్రభుత్వం కసరత్తులు చేస్తోంది. తెరపైకి రిటైనింగ్ వాల్ వచ్చింది. ఇదే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం భద్రాచలంలో జరిగిన సభ సందర్భంగా వెల్లడించారు. రూ.500ల కోట్లతో ప్రాథమిక అంచనా వ్యయంతో దీని నిర్మాణం చేపట్టవచ్చునని తెలుస్తోంది. దశల వారీగా కూడా నిధుల కేటాయింపు ఉంటుందని సమాచారం. ఇదిలా ఉంటే భద్రాచలం రామాలయ ప్రగతికి కాంగ్రెస్ ప్రభుత్వం సమాలోచన చేస్తోంది. అయితే స్థల సమస్య ఉండడంతో ముందు దాన్ని ఒక కొలిక్కి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇదే జరిగితే ఇక భద్రగిరి ప్రగతి బాట పట్టనుంది.



బూర్గంపహాడ్, ప్రభాతవార్త

# జీరో బిల్లు కోసం జనాల అవస్థలు ..!

-ప్రజాపాలన సేవా కేంద్రాల్లో బారులు తీరిన ప్రజలు

## ఉప ముఖ్యమంత్రిగారూ..

# మంచి నీళ్ల కష్టాలు తీర్చండి

కొణిజర్ల, మార్చి12, ప్రభాతవార్త:

మిషన్ భగీరథ పైపులు ఉన్నప్పటికీ అవి ప్రజల దాహార్తిని తీర్చలేక పోతున్నాయి. గత ప్రభుత్వ హయాలో వేసిన మిషన్ భగీరథ పైపుల ద్వారా చుక్క మంచినీళ్ళు వచ్చే

- పేరుకే మిషన్ భగీరథ పైప్‌లైన్
- నల్లాల్లో చుక్కనీరు రాని దుస్థితి
- చేతి పంపుల పైనే ఆధారపడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు
- సమస్య తీర్చాలని ప్రజల వేడుకోలు



2 లో..

# నర్సింగ్ కళాశాలల మాయాజాలం

## (మొదటి పేజీ తరువాయి..)

ఉంటుంది.

**-దోపిడియే లక్ష్యం-**

సర్కార్ నిబంధనలు తుంగలో తొక్కి కళాశాలల యాజమాన్యం కొత్త ఎజెండాను తెరపైకి తీసుకువచ్చి విద్యార్థులు కనీసం పాస్‌మార్కులు వచ్చే విద్యను కూడా అందివ్వడం లేదంటే పరిస్థితి ఎలా ఉందో అర్ధం చేసుకోవచ్చు. ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్‌మెంట్ పేరుతో కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్నారు.కాలేజి నిర్వహణకు అయ్యే ఖర్చు నామమాత్రం.విద్యార్థుల నుంచి అదే విధంగా ప్రభుత్వం నుంచి వసూళ్లు చేసేది అంతకు వెయ్యి రెట్లు.ఎటువంటి ఖర్చు లేకుండానే జేబులోకి సునాయాసంగా పెద్ద మొత్తంలో డబ్బులు వచ్చే చేరి బిజినెస్ ఏదైనా ఉందంటే అది నర్సింగ్ కాలేజిల నుంచే అనే భావన వ్యక్తమవడం విశేషం.అర్హత లేని కొందరు అటెండర్లను ఏర్పాటు చేసుకొని మరికొందరు మహిళలను కళాశాలలో విధులు నిర్వహించేందుకు ఏర్పాటు చేసుకొని వారికి కనీసం నెలకు పదివేలు కూడా జీతం చెల్లించకుండా అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారు.నెలసరి వేతనాలు సక్రమంగా ఇస్తున్నారంటే అది కూడా కష్టమే.వెట్టి చాకిరి చేయించుకొని రాత్రింబవళ్లు పనిచేపించుకొని వారికి కనీసం జీతం కూడా ఇవ్వకుండా అనేక ఇబ్బందులు పెడుతున్నట్లు సమాచారం.జిల్లాలో నర్సింగ్ కళాశాలల నిర్వహకులు దోపిడియే లక్ష్యంగా పనిచేస్తున్నారు.ప్రభుత్వం కోటాలో విద్యార్థులను అడ్మిషన్ కల్పించాల్సి ఉంటుంది.మరికొన్ని మేనేజ్‌మెంట్ కోటాలో సీట్లను భర్తి చేయాల్సి ఉంటుంది.50శాతం మేర ఫీజు రాయితి కల్పించి విద్యార్థులకు విద్యావకాశాలు కల్పించాలి.స్థానికంగా ఉన్న విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వాలి.కళాశాల స్థాపనకు బిల్డింగ్ పర్మిషన్,ఫైర్ సెఫ్టి,ఇండోర్,అవుట్‌డోర్, ఇతర ఆట స్థలాలు ఇలా చెప్పుకుంటే పోతే చాంతాడంతా లిస్టు అమలు చేయాల్సి ఉంటుంది.కాని వీటిల్లో ఏ ఒక్కటి కూడా పాటించడం లేదు.కనీసం అద్యాపకులు కూడా సక్రమంగా నియమించకుండా అర్హత లేని కొంతమంది సిబ్బందిని నియమించి వారి ద్వారా విద్యార్థులు అల్లరి చేయకుండా కాలం గడిపించే పనులు చేస్తున్నారే తప్ప నాణ్యమైన విద్య అందివడం లేదు.

**- ఫీజు రియంబర్స్‌మెంట్ కోసం వెంపర్లాడుతున్న యాజమాన్యం-**

తమ కళాశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా ఉందని వారికి రావాల్సిన ఫీజు రియంబర్స్‌మెంట్ సకాలంలో ప్రభుత్వం విడుదల చేయాలని హైదరాబాద్ స్థాయిలో పైరవీలు చేయిస్తూ వచ్చిన సొమ్మును జేబులో వేసుకుంటున్నారు.విద్యార్థులకు చెందాల్సిన ఫీజు రియంబర్స్‌మెంట్ వారికి దక్కకుండా అడ్మిషన్ ఫీజు మొదలుకొని అన్ని రకాల డబ్బులు గుట్టు చప్పుడు కాకుండా కాజేసి పైగా విద్యార్థులను వారి తల్లిదండ్రులను బెదిరింపులకు గురిచేస్తున్నారని పలువురు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సీట్ల భర్తి నుంచి మొదలుకొని విద్యార్థి ఆ కళాశాల నుంచి కోర్సు పూర్తి చేసి బయటకు వెళ్లే వరకు అందిన కాడికి వారి నుంచి ఫీజుల పేరుతో వసూళ్లకు పాల్పడుతున్నారు.బోజన వసతి లేనే లేదు.కొందరు యజమానులు బోజనం పెడుతున్నట్లు పైకి చెబుతున్న విద్యార్థులకు అందివాల్సిన బోజన వసతి సౌకర్యాలు నామ మాత్రమే.అకౌంట్‌లోకి ఎన్ని డబ్బులు వచ్చినయో చూసుకొని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం రాజకీయ నాయకులు ద్వారా పైరవీలు చేయించడం ఫీజులు,మెయింటెనెన్స్,మెటిరియల్స్ అంటూ విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురిచేసి వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

**ఆ కళాశాలలో చదివిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందినట్లేనా...?**

ఖమ్మం కేంద్రంగా కొన్ని నర్సింగ్ కళాశాలలో కొనసాగుతున్నాయి.రాజకీయ పలుకుబడి సమాజంలో గుర్తింపు కల్గిన వ్యక్తులుగా ప్రచారం చేసుకుంటున్న కొంతమంది సొంత కళాశాలలను నిర్వహిస్తున్నారు.కనీసం నిబంధనలు పాటించడం లేదు.దశాబ్దాల తరబడి నర్సింగ్ కళాశాలనే జీవనోపాదిగా మలుచుకొని ఎటువంటి పెట్టుబడి లేని వ్యాపారంగా తయారు చేసుకొని ఇటు విద్యార్థుల నుంచి అటు ప్రభుత్వం నుంచి అందిన కాడికి దోపిడికి పాల్పడుతున్న వ్యవస్థల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు కనీసం నాణ్యమైన విద్య అందివడం లేదు.పరీక్షల్లో స్వతహాగా పరీక్ష వ్రాసి పాసయ్యే విద్యార్థులు కొంత మంది మాత్రమే ఉన్నారు.అరకొరగా ప్రాజెక్టు వర్కులు పూర్తి చేసి చూసి రాతలకు పునాదులు వేస్తున్నారు.సర్టిఫికేట్ వచ్చే బాధ్యత తమదేనంటూ విద్యార్థులకు మాయ మాటలు చెప్పి కాలం వెల్లదిస్తున్నారు.వాటి కోర్సు పూర్తయి వేరే చోట ఆస్పత్రిలో ఉద్యోగం చేయాలంటే కనీసం నేర్చుకొనే విద్యపై పట్టు ఉండాలి.పెషెంట్లకు వైద్యం చేయాలంటే వైద్యంలో మెళకువలు అవగాహన అనుభవం కలిగి ఉండాలి.ఇటువంటి కళాశాలలో కొందరు విద్యార్థులకు నాణ్యమైన విద్య లోపించి ఆస్పత్రిలో డ్యూటీలు చేయడం వలన పెషంట్ల ప్రాణాలకు పెనుముప్పుగా మారే ప్రమాదం కూడా లేకపోలేదు.క్షేత్రస్థాయి నుంచి పటిష్టమైన విద్యలేకపోవడం వల్ల సామాన్యుల ప్రాణాల మీదకు వచ్చే ప్రమాదం ఉంది.సొమ్ము జేబులు వేసుకోవడం తప్ప సామాన్యులకు సక్రమంగా వైద్యం చేసే విద్యాబుద్దులు నేర్పించలేకపోవడం విశేషం.విద్యార్థుల తల్లిదండ్రులను బయపెట్టి భయభ్రాంతులకు గురిచేసి అమాయకులను ఆసరాగా చేసుకొని అందిన కాడికి దండుకుంటున్నారు.పైగా సక్రమైనా నాణ్యమైన విద్యాబుద్దులు నేర్చుకున్నారంటే అది ప్రశ్నార్ధకంగానే మారిందనే చెప్పుకోవాలి.

**విచారణ చేస్తే గుట్టురట్టే ....**

దశాబ్దాల కాలంగా కొందరు వ్యక్తులు నర్సింగ్ కళాశాల నిర్వహణ చేస్తున్నారు.ఆది నుంచి అవినీతి,అక్రమాలే కొనసాగుతున్నాయి.కళాశాల నిర్వహణకు కావాల్సిన వసతి సౌకర్యాలు సీట్ల సంఖ్య,ఫీజు రియంబర్స్‌మెంట్ పెమెంట్లు,అడ్మిషన్ల సొమ్ము,గతంలో ఉన్న విద్యార్థులు కొత్తగా ఎంతమంది అడ్మిషన్లు పొంది ఉన్నారు అనే తదితర అంశాలపై ఉన్నతాధికారులు విచారణ చేసి వారి గుట్టు రట్టు కానుంది.తప్పుడు లెక్కలు సృష్టిస్తూ పబ్బం గడుపుకుంటున్న కొందరు వ్యక్తులు పైకి "పులి"లా గ్రాండిస్తున్నప్పటికి ప్రభుత్వ విద్యార్థుల సొమ్ము "ప్రసాదంలా" మింగేస్తున్నారు.ప్రభుత్వాలు మారుతున్నప్పుడల్లా యజామానులు కూడా ఆయా పార్టీలకు అనుకూలంగా ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి అనుకూలంగా మారిపోతున్నారు.ఇటువంటి వ్యక్తుల పట్ల వ్యవస్థలు చిన్నాభిన్నం కాకుండా భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా ఉండేలా విద్యావ్యవస్థను పటిష్టం పరిచేందుకు ఉన్నతాధికారులు కొరఢా ఝులిపించేందుకు విచారణ చేపట్టాలని పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఉప ముఖ్యమంత్రిగారూ.. మంచి నీళ్ళ కష్టాలు తీర్చండి

## (మొదటి పేజీ తరువాయి..)

పరిస్థితి లేక ప్రజలు చేతిపంపుల పైనే ఆధారపడుతున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టీవిక్రమార్క మంచినీటి సమస్యపై స్పందించి తమ గ్రామాల్లో మంచినీటిని ప్రజలకు అందించాలని ప్రజలు కోరుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే గుక్కెడు మంచినీళ్ళు దొరకక చేతి పంపులపై ఆధారపడుతూ నానా ఇక్కట్లు పడుతూ ఫ్లోరైడ్ నీళ్ళతో అనారోగ్యం పాలవుతున్నా ఇట్టి సమస్యలపై అధికారులు, స్థానిక ఎమ్మెల్యే దృష్టి సారించక కఠిన పరిస్థితులు కొణిజర్ల మండలంలో వివిధ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న దుస్థితిపై ప్రభాతవారనత ప్రత్యేక కధనం...వైరా నియోజకవర్గంలో అంతర్భాగమైన కొణిజర్ల మండలంలో చిన్నమునగాల, పెద్దమునగాల, సీతారాంపురం, కొణిజర్ల, సింగరాయపాలెం తదితర గ్రామాల్లో కనీసం త్రాగడానికి గుక్కెడు మంచినీళ్ళు అందక కేవలం చేతిపంపులపై ఆధారపడుతూ ఫ్లోరైడ్ ప్రభావంతో అనారోగ్యపాలై నానా ఆగచాట్లు పడుతున్నా స్థానిక అధికారులు, పాలకులు సమస్యపై దృష్టి సారించే పరిస్థితి కరువు. ప్రధానంగా కొణిజర్ల మండలం వైరా నదికి ఆనుకొని అంతర్భాగమై ఉన్నా కూడా కనీసం త్రాగు, సాగు నీరు అందని చీకటి పరిస్థితులు తాండవిస్తూ ఉన్నా గత తెరాస ప్రభుత్వం కన్నెతినత చూడకపోగా గత ప్రభుత్వ హయాంలో వైరా నదిపై కోట్ల రూపాయలు వెచ్చించి మిషన్ భగీరధ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా కంగాచేపట్టి ఇంటింటికి నల్లాలు అమర్చి మంచినీరు అందించాలనే సంకల్పంలో ఊరూరా పైప్‌లైన్‌లు వేసినా కూడా చుక్కనీరు అందించక పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న సామెతగా తయారైన పరిస్థితి చూస్తే పాలకులు, అధికారుల నిర్లక్ష్య పరిస్థితి నేటికి కనబడుతుండటం అక్షర సత్యం. ప్రస్తుతం నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ మంత్రి వర్గంలో ఖమ్మం జిల్లా నుండి ముగ్గురు మంత్రులు ప్రధాన శాఖాల్లో కొనసాగుతుండడం సంతోషకరంగాను అందులోను ప్రధాన హోదా అయిన ఉప ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న భట్టీవిక్రమార్క వైరా నియోజకవర్గ స్థానిక నివాసి కావడం గర్వకారణం. ఈ ప్రాంతంలో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితులపై పూర్తిస్థాయి అవగాహన మంత్రివర్యులకు ఉండడంతో ప్రస్తుతం ప్రజలు స్వచ్ఛమైన మంచి నీటునళ అందక ఎదుర్కొంటున్న దుస్థితిపై దృష్టి సారించి నీళ్ళ కష్టాలు తీర్చాలని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఖమ్మం జిల్లా ఉప ముఖ్యమంత్రివర్యులను, మంత్రివర్యులను, స్థానిక శాసనసభ్యులను వేడుకుంటున్నారు.

# జీరో బిల్లు కోసం జనాల అవస్థలు ..!

## -ప్రజాపాలన సేవా కేంద్రాల్లో బారులు తీరిన ప్రజలు

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ వద్ద మండల వ్యాప్తంగా గృహజ్యోతి జీరో కరెంటు బిల్లు కోసం ధరఖాస్తు దారులు బారులు తీరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పథకం కింద తెల్ల రేషన్‌కార్డుదారులకు 200ల లోపు యూనిట్లు వచ్చిన వారికి ఉచిత విద్యుత్ ప్రకటించింది. కాగా ప్రజలు ప్రజాపాలన ఆరు గ్యారెంటీ గ్రామసభలో పథకాల కోసం ధరఖాస్తులు చేసుకున్నారు. తదనంతరం గల నెల మీటర్ రీడింగ్ సమయం విద్యుత్‌శాఖ అదికారులు వివరాలు కూడా నమోదు చేసుకున్నారు. అయితే ప్రజాపాలనలో ధరఖాస్తులు చేసుకున్న వారందరికి మార్చి నెల జీరో బిల్లు వస్తుందని ప్రభుత్వం ప్రకటిచింది. కొద్దిమందికే 200ల యూనిట్లలోపు వారికి జీరో కరెంటు బిల్లు రాగా చాలా మందికి రాలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జీరో బిల్లు రాని వారు కంగారు పడవద్దని రేషన్‌కార్డు ఉండి ప్రజాపాలనలో ధరఖాస్తు చేసుకున్న వారి స్థానిక మండల పరిషత్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక పాలన కౌంటర్‌లో తిరిగి ధరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఈ మేరకు జీరో బిల్లు రాని పేదలు అనేక మంది మండల పరిషత్ కార్యాలయానికి బారులు తీరారు. తెల్ల రేషన్‌కార్డు జిరాక్స్, ప్రజాపాలన రసీదు జిరాక్స్, ఆధార్‌కార్డ్ జిరాక్స్, కరెంటు బిల్లు జిరాక్స్‌లతో ప్రజాపాలన సేవా కేంద్రాల్లో అందించారు. అయితే అలా ధరఖాస్తు ఇచ్చిన వారికి ఓటీపీ వస్తుందని తద్వారా వివరాలు నమోదు చేయడం జరుగుతుందని చెబుతున్నప్పటికి ముందుగా ధరఖాస్తులు ఇచ్చిన లబ్ధిదారుల్లో ఓటీపీలు రాక గందరగోళం నెలకొంది. దీంతో ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌ల వద్ద జనాలు బారులు తీరారు. జీరో బిల్లు రాని వారి ఇప్పటి వరకు 600ల ధరఖాస్తులు వచ్చినట్లు సమాచారం. దీనిపై అధికార యంత్రాంగం జీరో బిల్లు రాని వారికి స్పష్టమైన సమాచారం ఇవ్వాలని, లేకుండా కరెంటు బిల్లు గడువు తేదీ దాటితో పెనాల్టీల రూపంలో మరింత అధికంగా బిల్లులు చెల్లించే ప్రమాదం ఉందని పలువురు ఆందోళణ చెందుతున్నారు. అలాగే గ్యాస్ సబ్సిడీ విషయంలోనూ ఈ కేవైసీ చేయించిన కొంతమంది వినాట్ మ్యాచ్ అని చూపడంతో తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే రూ.500లకే గ్యాస్ ఇచ్చే పథకాన్ని తాము అర్హులం కాదో లేదో అని తెల్చుకోలేకపోతున్నారని, ఈ గందరగోళాన్ని సంబంధిత అధికారులు గుర్తించి అధికారులకు న్యాయం జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. ఏది ఏమైనా సంబంధిత అధికారులు ధరఖాస్తు దారులకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

# గోదా'వర్రీ' లేకుండా ....!

## -తెరపైకి రిటైనింగ్ వాల్

భద్రాచలం ఏజెన్సీకి ప్రతి ఏటా వర్షాకాలంలో వరద ముప్పు పొంచి ఉంటుంది. వరదలతో ప్రజలు కాకవికలమవుతుంటారు.గత రెండేళ్ళ క్రితం వచ్చిన రెండవ అతిపెద్ద గోదావరి ఏజెన్సీ గోదావరి ప్రభావిత ప్రజలకు ముచ్చెమటలు పట్టించింది. ఈ క్రమంలో పాలకులు అప్రమత్తం అయ్యారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం భద్రాచలం వద్ద అసంపూర్తిగా ఉన్న కరకట్ట నిర్మాణానికి రూ.38.5 నిధులు మంజూరు చేసింది. ప్రస్తుతం ఆ పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టింది. ఇంకా పుణ్యక్షేత్రాన్ని కాపాడుకోవాల్సిన అత్యవసరంపై కాంగ్రెస్ సమాలోచన చేస్తుంది. సోమవారం భద్రాచలం వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులతో సమావేశం జరిపారు. ఈ సందర్భంగా పలు విషయాలను అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగిస్తూ భద్రాచలం రూ.500ల కోట్ల అంచనా వ్యయంతో రిటైనింగ్ వాల్ చేపడతామని తెలిపారు. దీనిపై ప్రభాతవార్త ఇరిగేషన్ అధికారులతో ముచ్చటించి పలు వివరాలను సేకరించడం జరిగింది. కాంక్రీట్ గోడ లాగా కరకట్టపై ఈ వాల్‌ను కట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే కరకట్టల నిర్మాణంపై అధ్యయనం జరుగుతోంది. ఎక్స్‌ఫర్ట్ కమిటీ ఇందుకు సంబంధించిన నివేదికలు సిద్ధం చేస్తోంది. భద్రాచలం ఏజెన్సీ గోదావరి ప్రభావిత ప్రాంతానికి ఎగువ భాగంలో ఛత్తీస్‌ఘఢ్, ఒడిస్సా తదితర రాష్ట్రాల్లో ఇప్పటికే ఎక్స్‌ఫర్ట్ కమిటీ పర్యటించి పలు వివరాలను సేకరించడం జరిగింది. కరకట్టల నిర్మాణం కంటే నివాస ప్రాంతాల వద్దకు వరద రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ అధ్యాయనం చేస్తున్నట్లు సమాచారం. ఇదే ప్రధాన అంశంగా ఇరిగేషన్ శాఖ భావిస్తున్నట్లు తెలుస్తోంది. పెద్ద పెద్ద వాగుల నుంచి గోదావరిలోకి నీళ్ళు మళ్ళించేలా చర్యలు చేపడతారని తెలుస్తోంది. కరకట్టల నిర్మాణం వలన వేరే ప్రాంతాలలోకి వరద నీరు వెళితే పొలాలు పాడు అవ్వడంతో పాటు విద్యుత్ సమస్యలు తలెత్తుతాయని అందువలన పెద్ద పెద్ద వాగుల నుండి వరద నీరు గోదావరిలోనుంచి సాఫీగా కిందకు మళ్ళీస్తేనే మేలు అంటూ ఇరిగేషన్ శాఖ అధికారులు భావిస్తున్నట్లు తెలిసింది. భద్రాచలం వద్ద రిటైనింగ్ వాల్‌పై ఇంకా పూర్తి స్థాయి నివేదిక రూపుదిద్దుకోవాల్సి ఉంది. పిట్టగోడ లాగా ఈ రిటైనింగ్ వాల్ ఉంటుందని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ప్రస్తుతం భద్రాచలం వద్ద కరకట్ట 78 అడుగుల మేరకు ఉంది. గత ఏడాది వరద ఉధృతి భద్రాద్రి వద్ద 72.80 ఉంది. ఈ రిటైనింగ్ వాల్‌తో వరద నీరు పుణ్యక్షేత్రంలోకి చొరబడకుండా ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే ఇందుకు సంబంధించిన పూర్తి నివేదిక త్వరలోనే సిద్ధం అవుతుందని తెలుస్తోంది. వారం పది రోజుల్లో డిటైల్డ్ రిపోర్ట్‌తో ఇరిగేషన్ అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారని సమాచారం. దశల వారీగా నిధుల కేటాయింపు ఉంటే భద్రాచలంకు ఇరువైపులా రిటైనింగ్ వాల్ కట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. పూర్తి స్థాయిలో గోదావరికి ఇరువైపులా రిటైనింగ్ వాల్ కట్టడం,కరకట్టలు నిర్మించడం, పటిష్టం చేయడం తదితర వాటికి కనీసం రూ.4వేల కోట్లకు పైగానే ఖర్చు అవుతుందని సమాచారం.

**-రామాలయం ప్రగతికి స్థలసేకరణ**

భద్రాచలం రామాలయం ప్రగతికి సంబంధించి కూడా భద్రాచలంలో సీఎం అధ్యక్షతన జరిగిన రివ్యూ మీటింగ్‌లో చర్చకు వచ్చినట్లు సమాచారం. స్థల సమస్య ప్రధాన ఆటంకంగా ఉండడంతో ముందు ఆ సమస్యను అధిగమించాలని స్థానిక అధికారులకు సీఎం, ఇతర మంత్రులు సూచించినట్లు తెలిసింది. గుడి చుట్టూ ఉన్న ఇండ్లు, దుకాణాలు తొలగించేందుకు అక్కడ ప్రజల అభిప్రాయ సేకరణ చేసి వారికి ఆమోద యోగ్యమైన ప్రాంతంలో పునఃరావాసం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు సమాచారం. స్థల సమస్య అడ్డంకి తొలగితే ఇక రామాలయం ప్రగతి వేగిరం అవుతుందని తెలుస్తోంది. ఇదంతా మాఢవీధుల విస్తీర్ణంతోనే సాధ్యమని సమాచారం. రెండవ ప్రాకారం నిర్మాణం జరుగుతుందని, అద్భుత రీతిలో ఆలయాన్ని తీర్చిదిద్దుతారని, అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఇదే విషయాన్ని రాష్ట్ర మంత్రులతో పాటు సీఎం కూడా ప్రస్తావించారని ప్రచారంలో ఉంది.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ

**కార్పొరేషన్, మార్చి12, ప్రభాతవార్త:-**



నగరంలో స్దానిక గుట్టల బజార్‌లో ఉన్నమౌంట్‌పోర్ట్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం పరీక్షపాడ్, సామా గ్రిని ఉచితంగా వితరణ చేశారు. ఈ కార్యక్ర మానికి విద్యావంతుడు వితరణశీలి బారత ఆహా ర సంస్థ కాలిటి కంట్రోల్ అధికారి నాగవెల్లి శివా నంద్ ఝాన్సీ కుటుంబ సభ్యుల సహకారంతో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు సిద్దంశెట్టి నాగమణి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎటువంటి మానసిక ఆందోళనకు ఒత్తిడికి గురి కాకుండా అత్యధిక మార్కులను సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సిద్దంశెట్టి శ్రీకాంత్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రదర్ వివి జోష్ బ్రదర్ ప్రణయ్, బ్రదర్ దామస మదనో జిల్లా ప్రధాన కార్యదర్శి కొదుమూరి భద్రయ్య, ఖమ్మం మూడవ నగర అభివృద్ధి సాధన సమితి అధ్యక్షులు వెలంపల్లి వెంకట సుబ్బారావు, చేడే జనార్దన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు ఆటో పల్టీ : మహిళ మృతి

## -9మంది మహిళా కూలీలకు తీవ్రగాయాలు

*నేలకొండపల్లి, మార్చి 12 (ప్రభాతవార్త):*
సుర్దేపల్లి - రామచంద్రాపురం గ్రామాల మధ్యన మంగళవారం తెల్లవారు జామున ప్రమాదవశాత్తు వ్యవసాయ మహిళా కూలీలు ప్రయాణిస్తున్న ఆటో పల్టీ కొట్టి రోడ్డు ప్రక్కన పొలాలో పడిపోయింది. ఈ ప్రమాదంలో ఒక మహిళా కూలీ మృతి చెందగా, మరొక 9మంది మహిళా కూలీలకు తీవ్రగాయాలైనాయి. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలంలోని కృష్ణాపురం, అనంతగిరి గ్రామాలకు చెందిన 13మంది మహిళా కూలీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని ఎన్‌టిఆర్ కృష్ణాజిల్లా లో గల పెనుగంచిప్రోలు గ్రామంలో మిర్చి ఏరేందుకు ఆటోలో వెళుతున్నారని చెప్పారు. కూలీలతో వెళుతున్న ఆటో నేలకొండపల్లి మండలంలోని సుర్దేపల్లి-రామచంద్రాపురం గ్రామాల మధ్యలోకి రాగా అదే సమయంలో రోడ్డు పైన కుక్క అడ్డంగా రావడంతో డ్రయివర్ ఆటోను





తప్పించబోగా ఆటో పల్టీ కొట్టి రోడ్డు ప్రక్కన పొలాలలోకి పడిపోయిందని చెప్పారు. ఈ ప్రమాదంలో పెద్దపొంగు పార్వతి (47) అనే మహిళ చికిత్స పొందుతూ మృతి చెందింది. గాయపడిన మిగతా కూలీలను నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్‌కు తరలించారు. మరి కొందరు కూలీలను మెరుగైన వైద్యం చికిత్సల కోసం ఖమ్మం ప్రభుత్వ హస్పిటల్‌కు తరలించారు. ఈ సంఘటన పై నేలకొండపల్లి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. ఈ ప్రమాదం విషయమై కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ఆరా తీసినట్లు తెల్సింది. గాయపడిన కూలీలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరినట్లు సమాచారం.

# సజావుగా ఎన్నికల నిర్వహణకు యంత్రాంగం సన్నద్ధం కావాలి: సిఇఓ




*కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 12 - (ప్రభాతవార్త):*
రాబోయే పార్లమెంట్ ఎన్నికలను ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వీప్ కార్యక్రమాల నిర్వహణ, పెండింగ్ ఓటరు ధరఖాస్తులు లాంటి పలు అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ప్రియాంక ఆల, అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ... రాబోయే పార్లమెంట్ ఎన్నికలను కట్టుదిట్టంగా



నిర్వహించేందు ప్రతీ జిల్లాలో ఎన్నికల ప్రణాళిక తయారు చేసుకోవాలని, ఓటరు జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ ఏర్పాట్లు, ఈవీఎం యంత్రాఉల, నామినేషన్ల ప్రక్రియ పోలింగ్ సిబ్బంది శిక్షణ తదితర అన్ని అంశాలతో కూడిన ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా పెండింగ్ ధరఖాస్తులను ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించాలని సూచించారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని అన్నారు. జిల్లాలోని ప్రతీ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించవలి అవసరమైతే సదుపాయాలు అందుబాటులో ఉన్నాయో లేదో తనిఖీ చేయాలని అన్నారు. ఓటరు జాబితా సవరణలో భాగంగా మరణించినవ్యక్తుల, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా తరలి వెళ్లిన వారి ఓటు వివరాలు నిబంధనల ప్రకారం తొలగించాలని అన్నారు. ఓటరు జాబితాలో వచ్చే మారునపలపై ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తూ వారికి సమాచారం అందించాలని, రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశపు మినట్స్ కాపీలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. నూతన ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, నూతనంగా మంజూరు చేసిన ఓటరు కార్డు వివరాలను వెంటనే సంబంధిత ప్రింటర్లకు అందజేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల షెడ్యూల్‌ను భారత ఎన్నికల కమీషన్ ప్రకటించిన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో అమలు చేయాలని, దానికి తగిన విధంగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, ఆర్డీవోలు మధు, దామోదర్, జెడ్పీ సీఈవో ప్రసూనరాణి తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

*కారేపల్లి, మార్చి 12, (ప్రభాతవార్త :*



చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం సింగరేణి మండల పరిధిలోని పోలంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం పోలంపల్లి గ్రామానికి చెందిన తేజావత్ రవికుమార్ సోమవారం సాయంత్రం తన ఇద్దరు కుమారులైన తేజావత్ మోక్షిత్, తేజావత్ భార్గవ్‌లను ఖమ్మంలోని సెంచరీ హైస్కూల్‌లో దింపి, తిరిగు ప్రయాణమైయ్యారు. రాత్రి సుమారు 7:30గంటల సమయంలో హోలియాతండా గ్రామ సమీపంలో మాలమలువు వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి రోడ్డు ప్రక్కన గల ప్రహరీ గోడను బలంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలైయ్యాయి. చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం కిమ్స్ హస్పిటల్‌కు తీసుకెళ్ళారు. చికిత్స పొందుతూ రాత్రి సుమారు 11:30గంటల సమయంలో మృతి చెందగా రవికుమార్ భార్య తేజావత్ జ్యోతి ఫిర్యాదు మేరకు ఎస్సై రాజారామ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ



*చంద్రుగొండ, మార్చి 12 - (ప్రభాతవార్త):*
చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌ని మంగళవారం సాయంత్రం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణ అంతా పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సై రవిని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌లోని అన్ని గదులను ఆయన తిరిగి పరిశీలించారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఎస్సై పనితీరు పట్ల ఎస్పీ సంతృప్తిని వ్యక్తం చేశారు.

## ఓటరు నమోదు, సక్రమ వినియోగంపై సదస్సు

*కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 12 - (ప్రభాతవార్త):*
జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లాలో ఓటరు నమోదు, ఓటుహక్కు వినియోగాన్ని పెంచేందుకు మంగళవారం గౌతంపూర్ పంచాయతీ కమ్యూనిటీ హాల్‌లో మహిళా సంఘాల సభ్యులతో ఓటరు నమోదు, సక్రమ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. జెడ్పీ సీఈవో, జిల్లా స్వీప్ నోడల్ అధికారిణి ప్రసూనరాణి పాల్గొని మాట్లాడుతూ... 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటుహక్కు కలిగి ఉన్న ప్రతీ ఒక్కరూ కూడా ఓటుహక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ సమావారాన్ని మహిళా సంఘ సమావేశాల ద్వారా గ్రామంలోని ప్రజలందరికీ చేరవేసి ఓటర్లుగా నమోదు, ఓటుహక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జ్యోతి, గ్రామ దీపిక పద్మ పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో కరెంట్ హెల్పర్ మృతి

*నేలకొండపల్లి, మార్చి 12 (ప్రభాతవార్త):*



నేలకొండపల్లి గ్రామంలోని మండల పరిషత్ కార్యాలయం సమీపంలో గల రహదారి పైన మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో అమ్మగూడెం గ్రామంకు చెందిన అడపాల సుధాకర్ (36) అనే యువకుడు బైక్ పై నుంచి క్రిందపడి మృతి చెందినట్లు గ్రామస్తులు చెప్పారు. మృతుడు అడపాల సుధాకర్ రాజేశ్వరపురం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో అన్‌మ్యాన్ ప్రయివేట్ హెల్పర్‌గా పని చేస్తున్నాడు. మృతుడు అడపాల సుధాకర్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. విషయం తెలుసుకున్న నేలకొండపల్లి పోలీసులు మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ హస్పిటల్‌కు తరలించారు. మృతుడు అడపాల సుధాకర్ ఆకస్మిక మృతి పట్ల విద్యుత్ అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## ద్విచక్రవాహనం చోరీ

*పాల్వంచ (ములకలపల్లి), మార్చి 12 ప్రభాతవార్త :*
ఇంట్లో ఉంచిన ద్విచక్రవాహనం గుర్తుతెలియని దొంగలు చోరీ చేసిన సంఘటన సోమవారం రాత్రి మండల పరిధిలోని మాధారంలో చోటుచేసుకుంది. మాధారం గ్రామానికి చెందిన సీపీఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబుకు చెందిన ద్విచక్రవాహనాన్ని ఇంట్లో పార్కు చేసి ఉంచగా 12 గంటలు దాటాక గుర్తుతెలియని దొంగలు అపహరించుకుపోయినట్లు బాధితుడు తెలిపారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## అదుపుతప్పి మిర్చిలోడ్ ట్రాక్టర్ పల్టీ

*మధిరరూరల్, మార్చి 12, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని ఇల్లెందులపాడు గ్రామం వద్ద మిర్చి లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడింది. మంగళవారం మధ్యాహ్న సమయంలో మిర్చిలోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్ కోల్డ్‌స్టోరేజీ సమీపంలో అదుపుతప్పి సైడ్‌కాల్వలో పడిపోయింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు.

## ఆరుగురు వ్యక్తులపై బైండోవర్ కేసులు



*కల్లూరు, మార్చి 12, ప్రభాతవార్త*
అక్రమంగా మద్యం అమ్మకాలు చేస్తున్న మండల పరిధిలోని ఎర్ర బంజర, కొత్త బోడిమెల్ల, జిడిబిపల్లి, పెద్దకోరుకొండి తదితర గ్రామాలకు చెందిన జై రామ్, రుక్మిణి, ధూన్సి, శైలజ, జానకి, సీతారాములపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై కృష్ణ తెలిపారు. వీరిని మంగళవారం తహశీల్దార్ ముందు కార్యాలయంలో ప్రవేశపెట్టారు. వీరిపై మరోసారి బైండోవర్ కేసులు నమోదైనట్లయితే లక్ష రూపాయల వరకు జరిమానా చెల్లించాల్సి ఉంటుందని తహశీల్దార్ తెలిపారు.






# హోరాహోరీగా సాగుతున్న రాజీవ్‌గాంధీ 3వ అంతరాష్ట్ర క్రికెట్ పోటీలు

**-డిపో లెవెన్,ఆచార్య లెవెన్, చిరంజీవి లెవెన్, పాండ్య లెవెన్ జట్లు విజయం**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలం జూనియర్ కళాశాల క్రీడామైదానంలో పొడెం వీరయ్య యువసేన ఆధ్వర్యంలో జరుగుతున్న మూడవ రాజీవ్‌గాంధీ అంతరాష్ట్ర టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీల్లో భాగంగా మంగళవారం 9వ రోజు జరిగిన పోటీల్లో నాలుగు జట్లు గెలుపొందాయి. ఉదయం జరిగిన మ్యాచ్‌లో మణి లెవెన్ జట్టు ముందుగా బ్యాటింగ్ చేసి నిర్ణీత 10 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 30 పరుగులు తీశారు. దీనికి ప్రతిగా డిపో లెవెన్ జట్టు కేవలం 4.2 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 32 పరుగుల చేసి 10 వికెట్ల



తేడాతో ఘనవిజయం సాధించారు. ఈ మ్యాచ్‌లో అద్భుత ప్రతిభ కనపరిచిన సోడె సాయిని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వరించింది. ఈ అవార్డును కమిటీ నిర్వాహకుడు కాపుల శ్రీను (ఏసు) అందజేశారు. మరొక మ్యాచ్‌లో ఆచార్య లెవెన్ జట్టు జగదీష్ లెవెన్ జట్టుపై 37 పరుగులు తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో అజయ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును నిర్వాహకులు అందజేశారు. మధ్యాహ్నం జరిగిన మూడవ మ్యాచ్‌లో విరాట్ లెవెన్ జట్టుపై చిరంజీవి లెవెన్ జట్టు నాలుగు వికెట్ల తేడాతో గెలిచింది. ఈ మ్యాచ్‌లో మంచి ప్రతిభ కనపరిచిన రాజు మెన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుకు ఎంపికయ్యారు. సాయంత్రం జరిగిన నాలుగవ మ్యాచ్‌లో పాండ్యా లెవెన్ జట్టు, సీజీ స్టార్ జట్టు తలపడగా సిటీ స్టార్ జట్టు ఒక్క రన్ తేడాతో ఓటమి చవిచూసింది. పాండ్యా లెవెన్ జట్టులోని ప్రసన్నకుమార్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును పులిగుండాల మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ సోడి చలపతి అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక కమిటీ వ్యవస్థాపకులు పొలమూరి బసవరాజు, కాపుల శ్రీను (ఏసు), తెల్లం నరేష్, అలీమ్, మణికంఠ, పొడుతూరి ప్రేమ సాయి, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం సిటీస్టైల్ జిమ్‌కు పథకాల పంట

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



ఈ నెల 9,10,11వ తేదీలలో హైదరాబాద్ చందానగర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాచలం సిటీస్టైల్ జిమ్‌కు మూడు బంగారు పతకాలు, ఒక సిల్వర్ పతకం సాధించినట్లు భద్రాద్రికొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి జీ.వీ.రామిరెడ్డి తెలిపారు. 69 కేజీల విభాగం మామిడి భూమికకు సిల్వర్ పతకం, మాస్టర్ 2కు 74 కేజీల విభాగంలో మహంతి వెంకటకృష్ణజీ (సుధా జ్యువెలర్స్ అధినేత)కు బంగారు పథకం, మాస్టర్ 2 లో 83 కేజీల విభాగంలో గొర్రె దుర్గేశ్వరరావుకు బంగారు పథకం, మాస్టర్ 4లో 105 కేజీల విభాగంలో గాలి రామ్మోహన్‌రావుకు బంగారు పథకం సాధించినట్లు తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులను, భద్రాద్రి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బోగాల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరి జీ.వీ.రామిరెడ్డి, పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, క్రీడా సంఘాల నాయకులు, పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖ సంఘ సేవకుడు గాదె మాధవరెడ్డి, సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులు, తదితరులు అభినందించారు.

## ప్రభుత్వాలు ఆదివాసీలు అస్తిత్వాన్ని కాపాడటం కోసం చిత్తశుద్ధితో పనిచేయాలి

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలో సమ్మక్క – సారక్క ఫంక్షన్ హాల్ నందు ఆదివాసీ కొండరెడ్ల సంఘం జాతీయ మహాసభలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ముందుగా రాజ్యాంగం నిర్మాత అంబేద్కర్, ఆదివాసీ అమరవీరులు గంటం దొర, గాందొర, అల్లూరి సీతారామరాజు, కొమరం భీంకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంఘం జెండాను సీనియర్ నాయకురాలు వేట్ల సీతమ్మ ఆవిష్కరించారు. అనంతరం ముర్ల కనకారెడ్డి అధ్యక్షతన జరిగిన సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షుడు ముర్ల రమేష్‌రెడ్డి మాట్లాడుతూ .. అడుగడుగునా .. ఆదివాసీలకు అన్యాయం జరుగుతుందని, అనేక ఉద్యమాలు, పోరాటాలు చేస్తున్నా పాలకులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరం అన్నారు. చట్టసభలలో ప్రాతినిధ్యం వహిస్తున్న ఆదివాసీ ప్రజాప్రతినిధులు సైతం ఆదివాసీల పక్షాన నిలబడటం లేదని పేర్కొన్నారు. ప్రధానంగా అంతరించిపోతున్న కొండరెడ్డి జాతిని రక్షించటానికి నిర్దిష్టమైన ప్రణాళిక రూపొందించడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఆదివాసీలు అస్తిత్వాన్ని కాపాడటం కోసం చిత్తశుద్ధితో పాలకులు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూట్రు రామారావురెడ్డి, కథల రామిరెడ్డి, గురుగుంట్ల బాబురెడ్డి, ముర్ల జగపతిరెడ్డి, సూట్రు లక్ష్మణ్‌రెడ్డి, కెచ్చెల గంగిరెడ్డి, కెచ్చెల భవాని, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల బాండ్ల వివరాలు బహిర్గతం చేయాలి -సీపీయం

*సారపాక, ప్రభాతవార్త :*

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వంను సుప్రీంకోర్టు ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన బ్రాంచ్ ఎన్నికల బాండ్లు వివరాలను తెలపాలని చెప్పి 26 రోజులు అయినా ఇంత వరకు సుప్రీంకోర్టుకు తెలియజేయగపోగా ఇంకా ఎస్బీఐ బ్యాంకు చైర్మన్ జూన్ 30వ తేదీ వరకు గడువు ఇవ్వాలని అడగడం సిగ్గుచేటని సీపీయం మండల పార్టీ కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం ఎన్నికల బాండ్‌ల వివరాలు బహిర్గతం చేయాలని బూర్గంపహాడ్ మండల కమిటీ ఆధ్వర్యంలో సారపాక ఎస్బీఐ బ్యాంకు ధర్నా ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు భయ్యా రాము, ఎస్కే అబీధా, మరియమ్మ, మీనాలక్ష్మి, బెల్లంకొండ నాగమణి, మడకం వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మతాల మధ్య చిచ్చుపెట్టే సీసీఏ బిల్లును వెనక్కి తీసుకోవాలి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎన్నికల ఎత్తుగడలో భాగంగా రెండు మూడు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని తెలిసి కేవలం ఓట్లు దండుకోవడం కోసం సీఏఏ బిల్లును వెంటనే అమలు జరపాలని నిర్ణయించడం దురదృష్టమకరం అని సీపీయం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి.నర్సారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. 2014 డిసెంబర్ 31 తరువాత వచ్చిన వారికి అంతకుముందు నివాసం ఉన్న వారికి కేవలం ఒక మతం వారిని కాకుండా వేరే మతాల వారికి పౌరసత్వం కొనసాగించమని చెప్పడం చాలా దురదృష్టకరమని, మన దేశంలో ఉన్నటువంటి అనేకమంది చదువు పేరుతో, ఉద్యోగాల పేరుతో, వ్యాపారాల పేరుతో అనేక దేశాలకు వెళ్ళి ఆయా దేశాలలో స్థిర నివాసం ఏర్పరచుకుని అక్కడ స్థిరపడుతున్న వారికి ఆయా దేశాలలో ఆ దేశం యొక్క పౌరసత్వం ఇస్తున్నప్పుడు మనదేశంలో దానికి భిన్నంగా కొనసాగించడం ఎటువంటి న్యాయం అక్కడ ఉన్నటువంటి లక్షల కోట్ల మంది యొక్క భవితవ్యం ఏమిటని సీపీయం పార్టీగా ప్రశ్నిస్తున్నామని అన్నారు. ఈ సీఏఏ బిల్లును అమలు జరపకుండా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## భద్రాచలం ట్రాఫిక్ పోలీసులకు హెల్మెట్లు, కళ్ళజోళ్ళు పంపిణీ

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు భద్రాచలం ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఆవరణంలో వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తున్న 20 మంది పోలీసు సిబ్బందికి మంగళవారం భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్, టౌన్ సీఐ సంజీవరావు చేతులమీదుగా హెల్మెట్లు, కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టౌన్ సీఐ సంజీవరావు మాట్లాడుతూ .. ద్విచక్రవాహనం నడిపే సమయంలో ప్రతి ఒక్కరూ హెల్మెట్ విధిగా ఉపయోగించాలని అందరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. అదే విధంగా పోలీసులను ఉదాహరణకు తీసుకుని ప్రజలు కూడా ద్విచక్రవాహనాన్ని నడిపే సమయంలో హెల్మెట్లు ఉపయోగిస్తారని ఆయన తెలిపారు. వేసవి కాలంలో రోడ్డుపై విధులు నిర్వహించే ట్రాఫిక్ పోలీసులకు ఇబ్బంది లేకుండా విధుల సమయంలో వేడి నుండి తప్పించుకోవడానికి కూలింగ్ గ్లాస్‌లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్‌ను సీఐ సంజీవరావు అభినందించారు. అనంతరం ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ మాట్లాడుతూ .. టూ వీలర్ నడిపే సమయంలో ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం ఒక అలవాటుగా చేసుకోవాలని ప్రజలను కోరారు.




## ముస్లీందరికి రంజాన్ మాస ఆరంభ శుభాకాంక్షలు

**-జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లీం సోదర, సోదరీమణులకు బూర్గంపహాడ్ మండల జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్ధనలతో సామరస్యం ఆనందం వెల్లి విరియాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ దాతృత్వం ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు. దివ్యఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లీంలందరికి నెల రోజుల పాటు ఉపవాస దీక్షలతో నిష్టగా అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని అన్నారు. అల్లా రక్షణ కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో పవిత్ర ప్రార్ధనలు చేస్తూ ప్రతి ఒక్కరు ఉన్న దానిలో ఎంతోకంత ధానధర్మాలు చేస్తారని అన్నారు. సేవ దృక్పధానికి సహనానికి ప్రత్యేకంగా ఈ పండుగను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉంటుందని అన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు.

## రంజాన్ నెల పవిత్రమైనది

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



రంజాన్ నెల ముస్లీంలకు ఎంతో పవిత్రమైందని బీజేపీ మండల అధ్యక్షుడు సాయి శ్రీను అన్నారు. భారతదేశంలో ఉంటూ భారతదేశాన్ని ప్రశ్నిస్తూ నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు, ప్రార్ధనలు, ఖురాన్ పఠనంతో గడిపే ముస్లీంలకు రంజాన్ నెల ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



ప్రభుత్వం పేద ప్రజలకు అందించే పథకాలు సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అన్నారు. దుమ్ముగూడెం మండలంలోని కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం జరిగింది. కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డా.తెల్లం వెంకట్రావు పాల్గొని లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. దుమ్ముగూడెం మండలంలో 27 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. రాష్ట్ర ముఖ్యమంత్రి భద్రాచలం పర్యటనలో దుమ్ముగూడెం మండలం నుండి ఐదుగురు లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీకి శ్రీకారం చుట్టారని, ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ పి.చంద్రశేఖర్, ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఆర్డైలు ఆదినారాయణ, లక్ష్మయ్య, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు,లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# తమాషాగా ఉద్యోగం చేస్తే చర్యలు తప్పవు

-ఉపాధ్యాయుల తీరుపై మండిపడ్డ ఎంఇఓ-జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తా-విచారణలో ఎంఇఓ వెల్లడి

## వార్తా ఎఫెక్ట్

చింతకాని, మార్చి 12, ప్రభాతవార్త

ఒళ్లు దగ్గర పెట్టుకుని ఉద్యోగం చేయాలని, తమాషాగా ఉద్యోగం చేస్తే ఎంతటి వారిపైనా చర్యలు తప్పవని మండల విద్యాశాఖాధికారి మోదుగు శ్యాంసన్ హెచ్చరించారు. ఈనెల 12న ప్రముఖ జాతీయ వార్తా దిన పత్రికలో ఇదేమీ దౌర్భాగ్యం విద్యార్థులా.. పనిమనుషులా.. అనే కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ కథనానికి స్పందించిన విద్యాశాఖాధికారులు మంగళవారం విచారణ చేపట్టారు. ఈ



సందర్భంగా విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు వ్యవహరిస్తున్న తీరు వారిచేత వెట్టి చాకిరి చేయించడం ఏంటని, అంతేకాక తరగతి గదులు కడిగించడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు.



అనంతరం విద్యార్థులతో జరిగిన విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఇటు విచారణ నివేదికను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# దళిత బంధు రెండో విడత నిధులు విడుదల చేయాలి

చింతకాని, మార్చి 12, ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న దళిత బంధు రెండోవిడత నిధులను వెంటనే విడుదల చేయాలని అంబేద్కర్ స్వచ్ఛంద సేవ అధ్యక్షుడు శెట్టిపోగు నాగరాజు డిమండ్ చేశారు. గత ప్రభుత్వం దళిత బంధు పైలెట్ ప్రాజెక్టు కింద చింతకాని మండలాన్ని ఎంపిక చేసిన విషయం అందరికీ తెలిసిందే. గత ప్రభుత్వంలో కొంతమందికి పూర్తిగా గ్రౌండింగ్ అయిందని, మరికొంత మందికి పూర్తిగా గ్రౌడింగ్ కాలేదన్నారు.

లబ్దిదారుల అకౌంట్లో డబ్బులు ఉండి కూడా రెండో విడత నిధులు విడుదల చేయకపోవడంపై మండలంలోని దళితులు పలుమార్లు మండలాధికారులకు మొరపెట్టుకున్నా తమ సమస్య పరిష్కరించే వారే లేరంటూ ఆవేదన



వ్యక్తం చేశారు. చింతకాని అంబేద్కర్ విగ్రహం నుంచి ఎంపిడిఓ కార్యాలయం వరకు దళితులు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపిడిఓకు వినతి పత్రం అందజేశారు. నాగరాజు మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలో దళిత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఉండికూడా ప్రయోజనం లేదని అన్నారు. పేరుకే దళితుడని కాని దళితుల సమస్యను ఇంతవరకు పట్టించుకున్న దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సారి మధిర నియోజకవర్గ



పర్యటనకు వస్తే అడ్డుకోవడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. దళిత మహిళల రోడ్డుపైకి వచ్చి రాస్తారోకోలు చేయవలసిన పరిస్థితి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రెండో విడత నిధులు మంజూరు చేయకపోతే తాము భారీ ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు పుల్లారావు, ఆయా గ్రామాల నుంచి వచ్చిన దళితబంధు లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఉత్తమ అంగన్వాడీ టీచర్‌గా వి.జ్యోతి, హెల్పర్‌గా ఎల్.ప్రమీలకు సత్కారం





కామేపల్లి, మార్చి 12 ప్రభాతవార్త :

మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా ఖమ్మం భక్త రామదాస్ కళాక్షేత్రంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా స్థాయిలో ఉత్తమ అంగన్వాడీ టీచర్‌గా కామేపల్లి మండలం గోవింద్రాల 4 అంగన్వాడీ సెంటర్ టీచర్ వి.జ్యోతి, కారేపల్లి 1అంగన్వాడీ సెంటర్‌కు చెందిన ఎల్.ప్రమీల ఉత్తమ ఆయాగా సన్మానం పొందారు.సన్మాన గ్రహీతలను కామేపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ నారపరాజు దయామణి, అంగన్వాడీ సూపర్‌వైజర్ బి.వెంకటమ్మ, సూపర్‌వైజర్‌లు వి.లలితమ్మ,ఎం.పార్వతి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గ్రామస్తులు అభినందించి వారి సేవలను కొనియాడారు.

## కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభకు తరలివెళ్ళిన బీజేపీ శ్రేణులు

కామేపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:

కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మంగళవారం రాష్ట్ర రాజధానిలో ముఖ్య కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు ఆపై స్థాయి నాయకులతో నిర్వహించిన సమావేశంలో కామేపల్లి మండలానికి చెందిన బీజేపీ నేతలు హాజరైయ్యారు.మండల బూత్ కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, జిల్లా, రాష్ట్ర నాయకులు పార్టీ ఏర్పాటు చేసిన బస్సులో బయలుదేరివెళ్ళారు. తరలివెళ్ళిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు జర్పుల రామారావు, మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్ నాయక్, ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ గోపికృష్ణ, జిల్లా నాయకులు జాలే శ్రీను యాదవ్, మురళికృష్ణ, మల్లెంపాటి బసవయ్య, రాష్ట్ర నాయకులు భాగం రంగారావు, భూక్యా శ్రీను నాయక్, బీజేవైఎం మండల అధ్యక్షులు జర్పుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరిగతిన పరిశీలించాలి



చింతకాని, మార్చి 12, ప్రభాతవార్త

లే అవుట్ రెగ్యులరైజేషన్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ సత్యప్రసాద్ తెలిపారు. మండల పరిధిలోని వందనం గ్రామంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ వందనం గ్రామంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు 1818 ఉన్నారని, వాటిని వెంటనే పున: పరిశీలించి పూర్తి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపిడిఓ రామయ్య, ఎంపిఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి చెవుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.






## నేడు మధిరలో డిప్యూటీ సీఎం భట్టి పర్యటన



మధిరరూరల్, మార్చి 12, ప్రభాతవార్త:

మధిరలో బుధవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటించనున్నారు. మధిరలో పలు అభివృద్ధి పనులకు భట్టి విక్రమార్క శంకుస్థాపనలు చేయనున్నారు. ఈమేరకు మంగళవారం పోలీసు, రెవెన్యూ అధికారులతోపాటు కాంగ్రెస్ నాయకులు హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సీఐ మధు, టౌన్ ఎస్ఐ సంధ్య, మునిసిపల్ కమిషనర్ షఫీ ఉల్లా, ఆర్అండ్‌బీ అధికారులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, కౌన్సిలర్లు కోనా ధనికుమార్, మునుగోటి వెంకటేశ్వర్లు, నాయకులు నిడమానూరి వంశీకృష్ణ, షేక్.బాజీ, మాగం ప్రసాద్, గౌసుద్దీన్, సిద్దంశెట్టి సందీప్, షన్ను, పుట్టా పుల్లారావు పాల్గొన్నారు.

## రోడ్డుపై కూలిన భారీ చెట్టు



మధిరరూరల్, మార్చి 12, ప్రభాతవార్త:

మండల పరిధిలోని నిధానపురం క్రాస్‌రోడ్డు-దెందుకూరు బ్రిడ్జి మధ్యలో భారీ చెట్టు వేర్లతో సహా కుప్పకూలి నడిరోడ్డుపై పడి ట్రాఫిక్‌కు అంతరాయంగా మారింది. నడి రోడ్డుపై పడిపోయిన చెట్టును వెంటనే ఆర్అండ్‌బీ అధికారులు తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.

## పశు వైద్యశిబిరం విజయవంతం

బోనకల్, మార్చి 12, ప్రభాతవార్త



జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ జిల్లా వైరా వారి ఆధ్వర్యంలో గోపాలమిత్ర పశువైద్య శిబిరం మండలంలోని గోవిందాపురం (ఎ), ఆళ్లపాడులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గేదెలు, ఆవులకు చూడు పరీక్షలు నిర్వహించారు. కట్టని గేదెలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. దూడలకు నట్టల మందు తాగించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి అన్వేష్, నాగేంద్రకుమార్, పశుగణాభివృద్ధి సంస్థ సూపర్‌వైజర్ మోతుకూరి వెంకటేశ్వరరావుమాజీ సర్పంచ్ బాగం శ్రీనివాసరావు, కావూరి జనార్ధన్‌రావు, మోటమర్రి డిసిసిబి వైస్ ప్రెసిడెంట్ కావూరి శంకర్ రావు, కావూరి ఆశోక్, కావూరి మధుసూదన్‌రావు, వడ్డెబోయిన మంగమ్మ, కావూరి వెంకట్రావ్, షేక్ రంజాన్ సాహెబ్, గోపాల మిత్రలు ఆశోక్, నాగేశ్వరరావు, పంచాయతీ సిబ్బంది సురేష్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వ పాసిస్టు చర్యలకు వ్యతిరేకంగా పోరాడుదాం



**కొత్తగూడెం, మార్చి 12 - ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో పట్టణంలోని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు సావిత్రి అధ్యక్షతన జరుగగా పీవోడబ్ల్యూ రాష్ట్ర నాయకులు చంద్ర అరుణ, జిల్లా కార్యదర్శి కే.కల్పనలు మాట్లాడుతూ... నేడు దుశంలో మోడీ ప్రభుత్వం అనుసరించే మతోన్మాద, పాసిస్టు చర్యలకు వ్యతిరేకంగా మహిళలం దరూ ఐక్యంగా పోరాడాలని పిలుపుని చ్చారు. మహిళల హక్కులను లౌకిక ప్రజాస్వా మ్యాన్ని కాపాడుకుందాం అని పేర్కొన్నారు. మార్చి 8న అమెరికా న్యూయార్కులోని పరిశ్రమలలో పనిచేసే మహిళా కార్మికులు, దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా, బానిస బతుకులు, వెట్టి చాకిరి సంకెళ్లని పోరాడి మహిళలు తమ హక్కులను సాధించుకున్న రోజు అని అన్నారు. మన దేశంలో ప్రధానమంత్రి మోడీ గత సంవత్సరం ఆగస్టు 15న ఎర్రకోటపై జెండా ఎగురవేస్తూ నారీ శక్తి గౌరవం అని చెప్పిన మరుక్షణమే గుజరాత్ మారణ హోమం బాధితురాలైన బిల్కీష్‌భాను అత్యాచార నింధితులను చట్టాన్ని మానవతా విలువలను గాలికి వదిలేసి జీవితఖైదు పడ్డవారిని విడుదల చేశారని నారీ గౌరవం అంటే ఇదేనా వారికి సన్మానాలు సత్కారాలు అని ప్రశిననంచారు. మణిపూర్‌లో మహిళలను వివస్త్రలను చేసి ఊరేగిస్తూ అమానుషంగా అమానవీయంగా మహిళలపై జరుగుతున్న దాడులను అత్యాచార ఘటనలను చూసి లోకమంతా అన్యాయమని కోడై కోసిందని, కానీ అక్కడి ప్రభుత్వం దాడులు చేసిన వారి పక్షాన నిలబడిందన్నారు. ఈ కార్యక్రమంలో జాటోత్ కృష్ణ, మాచర్ల సత్యం, సతీష్, కే.ముత్తయ్య, జ్యోతి, గడ్డం పాపమ్మ, సుజాత, పి.సుజాత, కే.భవాని, సావిత్రి, జ్యోతి, లక్ష్మీ, హైమద పాల్గొన్నారు.

# 12 సంవత్సరాల పోరాటాల ఫలితమే నేడు భూ పంపిణీ



**కొత్తగూడెం, మార్చి 12 - ప్రభాతవార్త:** పాతకొత్తగూడెంలో సీపీఎం పార్టీ పోరాట ఫలితంగా 39 ఎకరాల భూమిలో 807 మంది పేద ప్రజలకు 75 గజాల చొప్పున ఇండ్ల స్థలం ఇవ్వడం చాలా సంతోషకరమైన అంశమని, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు, పేదలకు అండగా నిలిచిన ప్రజా ప్రతినిధులకు సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. మున్సిపాలిటీ తరపున ఏర్పాటు చేసిన భూ పంపిణీ సభలో అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ... సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో 12 సంవత్సరాల సుధీర్ఘ పోరాట ఫలితంగా పాత కొత్తగూడెంలో పేదలకు పంచాలని దశల వారీ ఉద్యమాలు సీపీఎం పార్టీగా చేఉయడం ఫలితంగా నేడు భూ పంపిణీ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు. ప్రస్తుత స్థలంలో ఎటువంటి సౌకర్యాలు లేక లబ్దిదారులు అనేక ఇబ్బందులు పడే అవకావం ఉందని, మంచినీళ్లు, కరెంట్, రోడ్లు, కాలువలు, తదితర కనీస అవసరాలు, కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులను కోరారు. ప్రభుత్వం ఇచ్చిన ఖాళీ స్థలంలో గృహలక్ష్మీ పథకాన్ని సత్వరమే అమలు చేసి పేదలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదలు సంతోషంగా ఉండాలంటే అన్ని రకాల సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయాలని, చేసినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. పేదలకు ఉండడానికి ఇల్లు కట్టుకోవడానికి బట్ట, తినడానికి తిండి సమపాళ్లలో ఏర్పాటు చేసినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం వర్థిల్లుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్యా రమేష్, జునుమాల నగేష్, సందకూరి లక్ష్మీ, నందిపాటి రమేష్, సుజాత, సుగుణ, రామా, బనీనసలాల్, వేణు, లక్ష్మీ, రోజా, రామక్క తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు



**చంద్రుగొండ, మార్చి 12 - ప్రభాతవార్త:** మండలంలోని దామరచర్ల గ్రామంలో రైతులు సాగు చేస్తున్న పంటలను జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు మంగళవారం క్షేత్ర సందర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వరి పంట పొట్టదశలో ఉందని, కావున నీటి ఎద్దడి లేకుండా చూడాలని కాండం తొలుచు పురుగు నివారణకు కార్బన్ హైడ్రోక్లోరైడ్ విండి మందును లీటరు నీటికి 2 గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేయాలని సూచించారు. మండలంలో ఆయిల్‌ఫామ్ పంట సాగు విస్తీర్ణం పెంచాల్సిందిగా సూచించడం జరిగిందన్నారు. మండల వ్యవసాయ అధికారి వినయ్, క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి బి.విజయ్ పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటుకు సీఎం ఆమోదం

## - హర్షం వ్యక్తం చేసిన పెండ్యాల విజయభాస్కర్



**జూలూరుపాడు, మార్చి 12 - ప్రభాతవార్త:** ఆర్యవైశ్య కార్పోరేషన్ ఆమోదం తెలపడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి, క్యాబినేట్ మంత్రులకు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యుడు పెండ్యాల విజయభాస్కర్ హర్షం వ్యక్తం చేసి ధన్యవాదాలు ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మంగళవారం జరిగిన క్యాబినేట్ సమావజవంలో ఈ మేరకు ఆమోదం తెలపడం శుభపరిణామం అన్నారు. దశాబ్దాల కాలంగా ఆర్యవైశ్యులు చిరకాల కోరిక అయిన ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటుకు క్యాబినేట్ ఆమోదం తెలపడం పట్ల సీఎం, క్యాబినేట్ మంత్రులకు, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణలకు ప్రత్యేక కృతజ్ఞథలు తెలిపారు.

## 26వ వార్డులో ఇఫ్తార్ విందు

**కొత్తగూడెం, మార్చి 12 - ప్రభాతవార్త:**



పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షల నేపద్యంలో కొత్తగూడెం పట్టణంలోని 26వ వార్డు హనుమాన్ బస్తీలోని నవజవాన్ కమిటీ ముస్లీంలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. మహ్మదీయ మసీదులో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ దావూద్ ఆధ్వర్యంలో సాయంత్రం నమాజ్ అనంతరం ఉపవాసదీక్షలు వీడిని 300 మందికిపైగా ముస్లీంలకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముస్లీంలకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని అన్నారు. ముస్లీం సోదరులు కఠిన నియమ నిబంధనలతో ఉపవాస దీక్షలు కొనసాగిస్తూ అల్లాహ్‌ను ప్రార్ధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళలే మహారాణులు...

**చుంచుపల్లి, మార్చి 12 - ప్రభాతవార్త:**



మహిళలు నైపుణ్యంతో అన్ని రంగాల్లో విజయం సాధించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. గౌతంపూర్ పంచాయతీలో ఉన్న కమ్యూనిటీ హాల్‌లో మంగళవారం ప్రగతి గ్రామ సమైఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్త్రీలేకపోతే జననం లేదని, గమనం లేదని, స్త్రీ లేకపోతే ఈ సృష్టిలో జీవం లేదని, స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదంటూ మహిళలకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో ప్రసూనరాణి, ఉమ్మడి జిల్లా మహిళా ప్రాంగణాధికారి వేల్పుల విజేత, జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, వైస్ ఎంపీపీ వట్టికొండ మల్లికార్జున్‌రావు, గ్రామ దీపిక ఈసం పద్మ పాల్గొన్నారు.




## ఎమ్మెల్యేను కలిసిన పాల్వంచ డీఎస్పీ



**కొత్తగూడెం, మార్చి 12 - ప్రభాతవార్త:** కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును పాల్వంచ నూతన డీఎస్పీ పీఆర్ సతీష్‌కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. పాల్వంచ డీఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా పాల్గొన్నారు.

## హైదరాబాద్ సమ్మేళనానికి భారీగా తరలిన బీజేపీ శ్రేణులు



**కొత్తగూడెం, మార్చి 12 - ప్రభాతవార్త:** హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో జరిగిన బీజేపీ విజయ సంకల్ప సమ్మేళన కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో బయల్దేరిన బస్సులను కొత్తగూడెం పోస్టాఫీస్ వద్ద బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ బీజేపీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విజయసంకల్పన సమ్మేళనంలో ముఖ్య అతిథిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమీత్‌షా హాజరవుతున్న నేపద్యంలో కొత్తగూడెం జిల్లా నుంచి సుమారు రెండు వేల మంది పోలింగ్ బూతన అద్యక్షులు, ఆపై స్థాయి నాయకులు, హాజరుకావడం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో పోలింగ్ బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పోలింగ్ బూత్ అధ్యక్షులు నుంచి ఆ పైస్థాయి నాయకులను అందరినీ ఎన్నికలకు సిద్దం చేసేందుకు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చింతలచెర్వు శ్రీనివాసరావు, రాపాక రమేష్, క్రాంతికుమార్, యాదగిరి, మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాస్‌రెడ్డి, పుణ్ణం బిక్షపతి, బిట్రగుంట క్రాంతి, తాటిపాముల ఐలయ్య, ముత్యాల వెంకటేశ్వర్లు, గంగపురి దుర్గాప్రసాద్‌లు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రిపై కులవివక్షత తగునా...

**చంద్రుగొండ, మార్చి 12 - ప్రభాతవార్త:**



తెలంగాణ దళిత ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కపై కులవివక్ష తగునా.? అని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాయి రాజా అన్నారు. యాదాద్రి దేవాల య బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రభుత్వం తరపు నుంచి ఉప ముఖ్యమంత్రిగా పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కపై వివక్షత దేవుడు ముందే జరిగిందని, ఇస్తే అందరికీ పీటలు ఇవ్వాలని, ఒకరికి ఇచ్చి మరొకరు కింద కూర్చోబెట్టడం దారుణమన్నారు. అగ్రకుల అహంకారానికి నిదర్శనమని ఇలాంటివి మరలా పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో బడుగు గణేష్, పానం నరేంద్ర, బడుగు నాగేశ్వరరావు, బేతి నాగరాజు పాల్గొన్నారు.

## విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి



*కొత్తగూడెం, మార్చి 12 - ప్రభాతవార్త:*
విద్యార్థులు కష్టపడి చదివి నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని వక్తలు సూచించారు. స్థానిక రుద్రంపూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో మంగళవారం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు తొమ్మిదవ తరగతి విద్యార్థులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. హెచ్ఎం బాలాజీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో షీటీం ఎస్సై రమాదేవి, ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, ఎస్బీఐ బ్రాంచి మేనేజర్ వెంకటేష్, మాజీ సర్పంచ్ గుమ్మడి సాగర్, విశ్వమాత మథర్ థెరిస్సా సేవా సంస్థ అధ్యక్షుడు గూడెల్లి యాకయ్య, ఎస్ఎంసీ శ్రీనివాస్‌లు పాల్గొని మాట్లాడారు. చదువు చాలా గొప్పదని, చదువుకున్న వారు గొప్ప మేధావులు అవుతారని, ఇతరుల చేత పూజింపబడతారని అన్నారు. మీరు మంచిగా చదివి పదవ తరగతిలో వందశాతం రిజల్టు తెచ్చి తద్వారా కన్నవారికి , ఉన్న ఊరికి మంచిపేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు లక్ష్మి, రాధా, ఆండాళ్లదేవి, నాగేశ్వరరావు, రజియా సుల్తానా, చంద్రకళ, గణేష్, కృష్ణవేణి, ధీరజ్‌లు పాల్గొన్నారు.

## పేదల సొంతింటికల సాకారం చేస్తా: కూనంనేని



*కొత్తగూడెం, మార్చి 12 - ప్రభాతవార్త:*
పేద కుటుంబాలు కోరుకునే సొంతింటి కలను సాకారం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. పట్టణంలోని పాత కొత్తగూడెంలో 807 మంది పేద కుటుంబాలకు ఒక్కొక్కరికి 75 గజాల ఇండ్ల స్థలాలను మంగళవారం లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ... పేదలు తమకు సొంతిల్లు కావాలని కోరుకుంటారని దాన్ని నెరవేర్చే బాధ్యత ప్రజా ప్రతినిధులుగా తమపై ఉంటుందని అన్నారు. నియోజకవర్గంలో పేదలకు ఇండ్ల స్థలాల కోసం పోరాడి అనేక కాలనీలు నిర్మించిన చరిత్ర సీపీఐదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపలన చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, డీఎస్పీ రెహమాన్, ఎంఆర్వో పుల్లయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, మున్సిపల్ కమిషనర్ శేషాంజన్‌స్వామి, వార్డు కౌనినసలర్లు పాల్గొన్నారు.

## కాపు కార్పోరేషన్ ఏర్పాటు చేసినందుకు హర్షం



*కొత్తగూడెం, మార్చి 12 - ప్రభాతవార్త:*
బలహీన వర్గానికి చెందిన మున్నూరుకాపుల అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డి కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల ఆ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం మున్నూరు కాపు సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో వారు మాట్లాడారు. కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య చేసిన పోరాటాలు, కృషి ఫలించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమంతరావు, గోపాలకృష్ణ, వల్లాల ప్రసాద్, ఆదికోటేశ్వరరావు, బాలిశెట్టి సుందర్‌రాజు, తారక్, వాసు, గణేష్, గాజుల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ కొల్లు పద్మకు సన్మానం

*లక్ష్మీదేవిపల్లి, మార్చి 12 - ప్రభాతవార్త:*
శ్రీనగర్‌కాలనీ సీనియర్ ఎంపీటీసీ, జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షురాలు కొల్లు పద్మ అవార్డు అందుకున్న సందర్భంగా ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం మేకల జ్యోతిరాణి ఆధ్వర్యంలో సన్మానించారు. ఆమె ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రజాప్ర తినిధిగా ప్రజలకు ఎన్నో సేవలు చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ౼ పూనెం నాగేశ్వరరావు,లగడపాటి రమేష్, అన్వర్‌పాషా, నాగరాజు, ప్రమీ ల, చాంద్‌పాషా, సతీష్, ప్రభాకర్, లోగాని శ్రీనివాస్, ఖాసీం, మదు, టీచర్లు ఇన్నయ్య, సాదియా తబుస్సుం, శ్రీలత, స్రవంతి, భాగ్యలక్ష్మి, స్వప్న పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



*పాల్వంచ, మార్చి 12 - ప్రభాతవార్త:*
మున్సిపాలిటీ పరిధిలో రూ.120 కోట్లతో చింతలచెరువు అభివృద్ధి పనులకు, అలాగే మంచికంటి నగర్, మసీద్ గుట్ట, వెంకటేశ్వర హిల్స్ కాలనీ, బాపూజీ నగర్‌లో చర్చిరోడ్డు, నెహ్రు నగర్ కేఎల్ఆర్ కాలేజీ, ప్రశాంత్‌నగర్ కాలనీలోని రోడ్ సీసీ రోడ్లకు డ్రైనేజీల నిర్మాణానికి మున్సిపాలిటీ నిధులతో చేపట్టే పనులకు ఆయన మంగళవారం శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వనమా కాలనీ రామాలయం వద్ద ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, ముత్యాల విశ్వనాథం, తహసీల్దార్ వినయ్‌కుమార్, మునర్సిపల్ కమిషనర్ స్వామి, పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, ఉప్పువెట్టి రాహుల్, బండి నాగేశ్వరరావు, పద్మజ, సుధాకర్, ఎర్రంశెట్టి ముత్తయ్య, నూకల రంగారావు, కొండా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లకు 5జీ ట్యాబ్‌లు ఇవ్వాలి



*పాల్వంచ, మార్చి 12 - ప్రభాతవార్త:*
అంగన్‌వాడీ టీచర్లకు 5జీ టెక్నాలజీ ట్యాబ్ ఇవ్వాలని, మే నెల మొత్తం టీచర్లు, హెల్పర్లకు ఒకేసారి వేసవి సెలవులు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్, తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మ డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. కొత్తగా ఏర్పాటైన రాష్ట్ర ప్రభుత్వం ఉన్న సమస్యలను పరిష్కరించకుండా లేనిపోని సమస్యలను సృష్టిస్తోందని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు చీపిరి కట్టలు, వంటపాత్రలు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాల్సిన పరిస్థితి మర్చిపోయి సీసీ కెమేరాలు, బయోమెట్రిక్ విధానాలను ప్రవేశపెట్టడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మచారీ, వీరన్న, సత్య, భూక్యా రమేష్, పాయం రాధాకుమారి, విజయశీల, కళావతి, రాధా, సూరమ్మ, హేమలత, కృష్ణవేణి, లలిత, మరియా, అచ్చమ్మ, రమ్య, శకుంతల, సారమ్మ, ఫాతిమా, సావిత్రి, నిర్మల, భవాని, లక్ష్మిలు పాల్గొన్నారు.

## కేటీపీఎస్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే

*పాల్వంచ, మార్చి 12 - ప్రభాతవార్త:*
పాల్వంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేటీపీఎస్ ను మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాల పరిస్థితులు అడిగి తెలుసుకొని పాఠశాల సమస్యలన్నింటినీ కూడా కేటీపీఎస్ అధికారులతోను, ప్రభుత్వ అధికారులతోను మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.



ఈ కార్యక్రమంలో హెచ్ఎం సంగమేశ్వరరావు, పూర్ణచందర్‌రావు, ఉపాధ్యాయులు, ప్రజలు పాల్గొన్నారు.






## 50 అడుగుల వెడల్పుతో రోడ్డు విస్తరణ ఉండాలి

*ములకలపల్లి , మార్చి 12 ప్రభాతవార్త :*
ములకలపల్లిలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు కృషితో మండల అభివృద్ధి దృష్ట్యా డివైడర్ ఏర్పాటు కోసం 50 అడుగుల వెడల్పుతో ఎస్టిమేట్‌తో నిధులు మంజూరయ్యాయని, నూతన ప్రభుత్వంలో మండల అభివృద్ధిలో భాగంగా రోడ్లు, భవనాలశాఖ నిబంధన ప్రకారం రోడ్డు వెడల్పు చేయాలని, అంతేకానీ కొదరు వ్యక్తుల ప్రయోజనాల కోసం అభివృద్ధిని అడ్డుకోవడం దురదృష్టకరమని, ఆ దిశగా చర్యలు చేపట్టడం సరికాదని లెఫ్ట్ పార్టీ(సీపీఐ, సీపీఎం, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్) నాయకులు నరాటి ప్రసాద్, ముదిగొండ రాంబాబు, నూపా భాస్కర్, ఎండి.యూసఫ్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధికారులకు ఈ మేరకు వారు విజ్ఞప్తి చేశారు. రానున్న రోజుల్లో వాహన వినియోగం, జనాభా పెరుగుదల దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి విషయంలో అందరూ కలిసి రావాలన్నారు. అభివృద్ధిని అడ్డుకోకుండా రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రజాప్రతినిధులు స్వాగతించాలని కోరుతూ ఈ విస్తరణ విషయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చొరవ చూపి 50 అడుగుల రోడ్డు వెడల్పు చేసేలా అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లాలన్నారు.

## రైతునేస్తం శిక్షణా కార్యక్రమం

*ములకలపలి , మార్చి 12 ప్రభాతవార్త :*
మండల కేంద్రమైన ములకలపల్లిలోని రైతువేదికలో మంగళవారం మండల వ్యవసాయ అధికారిణి కరుణామయి రైతునేస్తంలో భాగంగా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ రైతునేస్తం శిక్షణా కార్యక్రమంలో రైతులకు మామిడిలో పిందె, పూతరాలుట, వరిలో అధిక ఉష్ణోగ్రతల వల్ల వచ్చే సమస్యల పరిష్కారం కోసం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో అశ్వారావుపేట పరిధిలోని అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## దేవాలయ పునర్నిర్మాణానికి విరాళం



*పాల్వంచ అర్బన్, మార్చి 12 - ప్రభాతవార్త:*
మండలంలోని జగన్నాథపురం - కేశవాపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి ఆలయంలో త్వరలో చేపట్టబోయే పునర్నిర్మాణ పనులకు దుమ్ముగూడెం మండలం తూరుపాక గ్రామానికి చెందిన అమ్మవారి భక్తులు మందపాటి వినయ్ హరిత దంపతులు రూ.10,116 నగదును విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి శేషవస్త్ర ప్రసాదాన్ని అందించారు. బుధవారం దేవాలయంలో టెండర్ కం బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో రజనికుమారి తెలిపారు. ఆలయానికి సంబంధించిన షాపులు, తలనీలాలు పోగు చేసుకునే, లీజులు, లైసెన్సు హక్కులు పొందేందుకు సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని పాల్గొనే భక్తులు సకాలంలో హాజరుకావాలని చెప్పారు.

## వలస ఆదివాసీలు ఐక్యంగా పోరాడాలి

*పాల్వంచ అర్బన్, మార్చి 12 - ప్రభాతవార్త:*
ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి వలస వచ్చి 30 సంవత్సరాలుగా ఇక్కడే స్థిరనివాసం ఉంటున్న ఆదివాసీలకు ఎస్టీ సర్టిఫికేట్ ఇవ్వాలని తొమ్మిది తెగల సమన్వయ కర్త సోయం కన్నారాజు కోరారు. ఆదివాసీ జీవన విధానం ఆధ్వర్యంలో స్థానిక కొమరంభీం హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వీరిపై ప్రభుత్వం వివక్ష చూపుతుందని, దీనిమూలంగా వారు రెండోవ తరగతి పౌరులుగా అవమానం చవిచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 30 ఏళ్లుగా పోడు సాగుచేసుకుంటే ప్రభుత్వం వీరికి హక్కు పత్రాలు ఇవ్వకుండా వేదింపులకు గురిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త క్రాంతి, సోయం బాబురావు, హేతువాద సంఘం మూడు జిల్లాల ప్రాంతీయ అధ్యక్షులు నభీ సాహెబ్, తాటి రవి, కట్టెం కోసయ్య, మడవి ఇడమ, వెట్టి భీమయ్య పాల్గొన్నారు.

# నేడు, రేపు మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన

ఖమ్మం ప్రభాతవార్త ప్రతినిధి:

రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం జిల్లాలో విస్తృతంగా పర్యటించనున్నారు.పాలేరు నియోజకవర్గ పరిధిలోని కూసుమంచి మండలం నాయకన్‌గూడెం, గట్టు సింగారం,చేగొమ్మ గ్రామాల్లో ఏర్పాటు చేసిన సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు.అనంతరం తిరుమలాయపాలెం మండలంలోని ఎంపిడివో కార్యాలయంలోని లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేస్తారు.ఖమ్మం రూరల్ మండలం జలగం నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొంటారు. అనంతరం నాయుడుపేట, ఇందిరమ్మ కాలనీలో జరిగే పార్టీ కార్యక్రమాల్లో పూర్తయిన తర్వాత పల్లెగూడెం, కామంచికల్ గ్రామాల్లో జరిగే ఆర్అండ్‌బి రోడ్లకు శంకుస్థాపన చేస్తారు.ఖమ్మం అర్బన్ మండలం బల్లేపల్లి బ్లూమింగ్ మైండ్స్ పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొంటారు.14వ తేదిన కూసుమంచి మండలం జీళ్లచెర్వులో సిసి రోడ్ల ప్రారంభోత్సవంలో పాల్గొంటారన్నారు.అదే విధంగా కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో



పాల్గొంటారని వెల్లడించారు. అనంతరం నేలకొండపల్లి మండలం చెన్నారంలో ఆర్అండ్‌బి రోడ్ల శంఖుస్థాపన,కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.కావున ఆయా మండలాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో కోరారు.

# బోనకల్ నడిబొడ్డులో ప్రభుత్వ స్థలాలు దర్జాగా కబ్జా

**అధికారుల పాత్రపై అనుమానాలు**

**చేతులు మారుతున్న వేలాది రూపాయలు**

**కలెక్టర్ స్పందన కోసం సామాన్యుల ఎదురు చూపులు**

బోనకల్, మార్చి 12, ప్రభాతవార్త

నీకు రోడ్డు కావాలా? రోడ్డు పక్కన స్థలం కావాలా? చెప్పండి వెంటనే చిటికెలో మీకు ఆ స్థలాన్ని అప్పగిస్తాం అంటున్నారు బోనకల్ మండల కేంద్రంలోని కొందరు దళారులు. ఎక్కడో మారుమూల ప్రాంతం కాదు, జిల్లాలో రాజకీయ చైతన్యవంతమైన మండలంగా పేరు ఉన్న బోనకల్ మండలం అది. జిల్లా కేంద్రానికి 30 కిలో మీటర్ల దూరంలో ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఆర్‌టిబి ప్రాంతం. నిత్యం అధికారులు, ప్రజాప్రతినిధులు, మంత్రులు సైతం ఈ మార్గం గుండానే ప్రయాణిస్తుంటారు. అయినా రోడ్ల వెంట స్థలాలు కబ్జాలు చేసుకొండి అంటూ దర్జాగా దళారులు ఇస్తున్న ప్రోత్సాహంతో బోనకల్ ఆర్‌టిబి



పక్కన కబ్జాలు జరుగుతున్నాయి. రాజకీయ నాయకులు, అధికారులు మౌనం వహించడం వెనుక వారి పాత్ర ఉందేమోనన్న విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. బోనకల్ ఆర్‌టిబికి రెండు పక్కలా ఉన్న సర్వీస్ రోడ్లు, ఆర్‌టిబి ఖానాల కింద గతంలో ఉన్న ఆక్రమణలను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఉక్కుపాదంతో తొలగించి అందరి మన్ననలు పొందారు. ఆర్‌టిబి ఖానాల కింద గ్రీన్ పార్కు క్రీడా పరికరాల ఏర్పాటుతో పాటు బస్సులు ఆగేందుకు వాహనాలు పెట్టుకునేందుకు పార్కింగ్ సౌకర్యాలు కల్పించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు అమలైనందుకు మండల ప్రజలు ఎంతగానో సంతోషించారు. కాని నెల రోజులుగా అందరూ దళారుల ప్రోత్సాహంతో ఆర్‌టిబి ఖానాల కింద గతంలో ఆక్రమణలకు పాల్పడిన రీతిలోనే మళ్లీ కబ్జాలు జరుగుతున్నాయి. బడ్డీకొట్లు, తోపుడు బండ్లు పెట్టడం వల్ల వాహనదారులు, సామాన్యులు తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తి ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. జిల్లా కలెక్టర్ కలల సాకారంగా ఉన్న ఆక్రమణలు లేని ఆర్‌టిబి నేడు కబ్జా కోరల్లో చిక్కుకుంది. అధికారుల అండదండలతోనే ఇదంతా జరుగుతుందని రెవెన్యూ, పంచాయతీ, పోలీసు శాఖల అధికారులు ఏమీ పట్టించుకోకుండా ఉండడం వెనుక పెద్ద తలకాయలు ఉన్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాస్తవ పరిస్థితులు పరిశీలించి రోడ్లపై ఉన్న ఆక్రమణలు తొలగించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి సామాన్యులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరుతున్నారు.

# 35 అంశాలపై సీఎంకు ఎమ్మెల్యే కూనంనేని వినతి

కొత్తగూడెం, మార్చి 12 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు 35 అంశాలపై వేరువేరుగా వినతి పత్రాలు అందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు సంబంధిత శాఖల మంత్రులకు ఈ వినతులు అందించారు. తమ వినతులపై స్పందించి త్వరితగతిన పరిష్కారం చూపాలని సీఎంను కోరినట్లు కూనంనేని తెలిపారు. ఆయన అందించిన వాటిలో కొన్ని ఇలా ఉన్నాయి... కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలు, పరిసర గ్రామ పంచాయతీలను విలీనం చేయడం ద్వారా మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉన్న మైనింగ్ కాలేజీని ఫుల్‌ప్లెడ్జ్‌డ్ టెక్నికల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి. జీవోనంబర్‌ని అమలు చేసి కొత్తగూడెంమున్సి పాలిటీలో ఉన్న ప్రజలకు క్రమబద్ధీకరణ పట్టాలు ఇవ్వాలి. కేటీపీఎస్ పాల్వంచ ద్వారా పాత ఏ,బి, సి స్టేషన్ల స్థానంలో 2800 వాట్ల ప్లాంట్లను నిర్మిస్తున్నారు. కొత్తగూడెంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇల్లు మంజూరు చేయాలని కోరారు. భద్రాచలం (పాండురంగాపురం) కొత్తగూడెం రైల్వే లైన్ ఏర్పాటు. జిల్లాలోని పాల్వంచ కిన్నెరసాని రోడ్డులో ఏపీ స్టీల్ నుంచి అల్లూరి సెంటర్ వరకు బైపాస్‌రోడ్డుకు వినతి. స్పాంజిఐరన్ యూనిట్ పునఃప్రారంభం కోసం వినతి. కొత్తగూడెంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ హబ్ ఏర్పాటు. నీటి లీకేజీలను నివారించి పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించేందుకు చర్యలు.

## కాపు కార్పొరేషన్‌పై సర్వత్రా హర్షం

రఘునాథపాలెం, మార్చి12, ప్రభాతవార్త:-

మున్నూరు కాపుల దీర్ఘకాల చిరకాలవాంఛ ఎట్టకేలకు నెరవేరడంతో కాపు సంఘాలు సర్వత్రా హర్షం వ్యక్తం చేశాయి.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మంగళవారం జరిగిన మంత్రి వర్గ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకొని కాపు కార్పొరేషన్ ప్రకటన ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్న నేపధ్యంలో ఏళ్ల తరబడి కాపుల కల వ్యూహం ఎట్టకేలకు ఫలించింది.సుమారు 45లక్షల మంది ఉన్నటువంటి మున్నూరుకాపుల కోరిక,కల నెరవేరడంతో యావత్తు కాపు పెద్దలు యువత ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ అభినందించారు. మున్నూరు కాపుల ఆశలను నెరవేర్చిన తెలంగాణ కాంగ్రెస్ కమిటీ,సిఎం రేవంత్‌రెడ్డికి కాపులు కృతజ్ఞతలు తెలిపారు.

# మణుగూరు కోర్టు ఆవరణను పరిశీలన

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 12 ః

మణుగూరు ప్రథమ శ్రేణి కోర్టు ఆవరణ, కోర్టు పరిసరాలను మంగళవారం మెజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు, సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్‌లు ఏరియా అధికారులతో కలిసి పరిశీలించారు. కోర్టు భవనంలోని చిన్న చిన్న మరమ్మత్తులతోపాటు ఆవరణంలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని, కోర్టు ఆవరణంలో మట్టి పోసి చదును చేయాలని న్యాయవాదులు కోరడంతో వారు పరిశీలించారు. అనంతరం ఏరియా జీఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణం చదును చేయనున్నట్లు తెలిపారు. భవనానికి తాత్కాలిక మరమ్మతులు చేపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.శ్రీనివాసరావు,



ఏజీఎం(సివిల్) డి.వెంకటే శ్వర్లు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, ఏరియా ఇంజినీర్ నర్సిరెడ్డి, సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, న్యాయవాదులు రమణారెడ్డి, విజయరావు, సాంబ, అన్వేష్, వెంకట్, నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

కొత్తగూడెం, మార్చి 12 - ప్రభాతవార్త:

కొత్తగూడెం కేసీవోఏ క్లబ్‌లో మంగళవారం నాడు సేవా సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సేవా సెక్రటరీ మునీల అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో హరిణి సత్యనారాయణరావు, కన్వీనర్ జీఎం పర్సనల్ బసవయ్య, విశిష్ట అతిథిగా వై.సరస్వతి బసవయ్య పాల్గొని ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సృష్టిలో స్త్రీ శక్తిని మించినది ఏమీ లేదని, మహిళలు కుటుంబ పోషణలో, పిల్లల అభివృద్ధిలో తమవంతు కృషి చేయాలని కోరారు. సమాజంలో ఆడవాళ్లు ధైర్య సాహసాలతో విపత్తులను ఎదుర్కోవాలని, మహిళా, సాధికారతకు కృషి చేయాలని, స్త్రీ ఒక వ్యక్తి కాదు ఒక శక్తి అని అన్నారు. ఈ సందర్భంగా పలు పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జీఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్‌సీ , కన్వీనర్ బసవయ్య, హరిణి సత్యనారాయణరావు, వై.సరస్వతి బసవయ్య, సీనియర్ పీవో శ్రీనివాసరావు, సింగరేణి సేవా కో ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, సేవా సెక్రటరీ మునీలా, సేవా కో ఆర్డినేటర్లు పుష్పలత, రమాదేవి, హిమబిందు, అరుణ, స్వర్ణలత, సుజాత, యాకూబీ, కోర్సు అధ్యాపకులు, సేవా సభ్యులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

రఘునాథపాలెం, మార్చి12, ప్రభాతవార్త:-



రఘునాథపాలెం మం డలం వి.వెంక టాయ పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవతరగతి విద్యార్థులకు మంగ ళవారం సన్‌రైజ్ అభ్య దయ సేవా సమితి వైరా ఆధ్వర్యంలో ఉచితం గా పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో సంస్థ ఉపాధ్యక్షులు ఏనుగు శివరాఘవ, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్‌బాబు, ప్రధానోపాధ్యాయులు శ్రీమన్నారాయణ తదితరులు మాట్లాడుతూ పరీక్షలు చక్కగా చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు.

## రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తీపి కబురు

**పెండింగ్‌లో ఉన్న మూడు డిఏలు మంజూరు**

రఘునాథపాలెం,మార్చి 12, ప్రభాతవార్త:-

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు మంగళవారం జరిగిన మంత్రి వర్గ సమావేశంలో కీలక నిర్ణయం వెలువడింది.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగినా సమావేశం అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తీపి కబురు ప్రకటన విడుదలైంది.గత కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న మూడు డిఏలు మంజూరు చేస్తూ ప్రభుత్వం నిర్ణయించింది. 2024 ఏప్రిల్ నుండి నగదు బకాయిలు జిపిఎఫ్ ఖాతాలో జమకానున్నాయి.మంత్రి వర్గం తీవ్రంగా చర్చించిన అనంతరం ఆఖరి నిమిషంలో ఈ ప్రకటన విడుదల కావడంతో ఉద్యోగ సంఘాలు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నాయి.ప్రభుత్వ శాఖల్లోని సుమారు 30శాఖల్లో పనిచేస్తున్న అన్నిశాఖల ఉద్యోగులుసిబ్బందితో పాటు ఉద్యోగ ఉపాధ్యాయులకు ఈ రాయితీలో వర్తించనున్నాయి.

## తుమ్మల సహకారంతో ఆర్థిక సహాయం

రఘునాథపాలెం, మార్చి 12, ప్రభాతవార్త:-



రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహ కారంతో మంగళవారం రఘు నాథ పాలెంమండలం, కోయ చలక గ్రామంలో గొల్లపూడి మంగపతి సరిత దంపతుల రెండవ మనవరాలికి ప్రసవం క్రింద కార్మికశాఖ ద్వారా మంజూరైన రూ.30వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాదంశెట్టి హరిప్రసాద్,చెరుకూరి పూర్ణ,అమరం అప్పారావు, మడెపు వీరభద్రం,మాదంశెట్టి సీతారాములు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా జీఎంగా లలిత్‌కుమార్

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 12 ః

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎంగా డి.లలిత్‌కుమార్‌ను నియమిస్తూ సింగరేణి సంస్థ యాజమాన్యం ద్వారా సోమవారం రాత్రి ఉత్తర్వులు జారి అయ్యాయి. మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్‌ను హైదరా బాద్ సీఅండ్ఎండీ కార్యాల యానికి బదిలీ అయ్యారు. ఎస్టోటూ డైరెక్టర్(ఆపరేషన్) నుండి డి.లలితకుమార్ మణుగూరు ఏరియా జీఎంగా బదిలీ అయ్యారు.

# జాతీయ లోక్ అదాలత్‌పై కక్షిదారులకు అవగాహన

**ఖమ్మం లీగల్, మార్చి12, ప్రభాతవార్త:-**
మార్చి 16న జిల్లా వ్యాప్తంగా నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్‌పై కక్షిదారులకు విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత పోలీసు కోర్టు డ్యూటి అధికారులపై ఉందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి,ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ అబ్దుల్ జావేద్ పాషా అన్నారు.మంగళవారం బోజన విరామ సమయంలో న్యాయమూర్తి కోర్టు డ్యూటీ పోలీసు అధికారులతో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవల్ల కలిగే ప్రయోజనాలను కక్షిదారులకు



వివరించాలన్నారు.రాజీపడకుండా కోర్టులలో కేసు నడిచినట్లయితే కోర్టులో సాక్షాదారుల నమోదు మొదలైన మొదటి రోజు నుండి తీర్పు వచ్చే వరకు ఇరువురి కక్షిదారులు ఎంతో ఒత్తిడికి గురవుతున్నారు.అంతే కాకుండా వారి విలువైన సమయం కూడా వృదా అవుతుంది కాబట్టి రాజీమార్గం రాజమార్గం అనే అంశాన్ని వారికి వివరించాలన్నారు.జాతీయ లోక్ అదాలత్ నిమిత్తం జిల్లా వ్యాప్తంగా 14లోక్ అదాలత్ బెంచిలను ఏర్పాటు చేశామని ఇందులో సివిల్ కేసులు,క్రిమినల్ కేసులు,చెల్లని చెక్కు కేసులు,సైబర్ క్రేమ్ కేసులు పరిష్కారమయ్యే అవకాశం ఉన్నందున అందరూ వీటిని వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో లైజన్ అధికారి మోహన్‌రావు,కోర్టు విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.




## హైదరాబాద్‌లో బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్‌పై ఉచిత శిక్షణ

### ఉద్యోగ కల్పనకు దరఖాస్తులకు ఆహ్వానం

**విద్యావిభాగం, మార్చి12, ప్రభాతవార్త:-**
ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని డిగ్రీ పాసైన అభ్యర్దులకు హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ ట్రెనింగ్ ఇన్‌స్టిట్యూట్ ద్వారా హైదరాబాద్‌లో బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్‌లో రెండు నెలల నాన్ రెసిడెన్షియల్ ఫ్రీ ట్రైనింగ్ ఇవ్వనున్నట్లు అని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ట్రైనింగ్ ప్రోగ్రాం పూర్తయిన తర్వాత ప్రైవేట్ బ్యాంకుల్లో ప్లేస్ మెంట్ ఉంటుదన్నారు. దీనికి అభ్యర్దులు గ్రాడ్యుయేట్ పూర్తి చేసి 26 సంవత్సరాలలోపు వారు అర్హులన్నారు.అభ్యర్దులు 15.03.24 నుండి 25.03.24 వరకు ఆన్‌లైన్ డబ్లూడబ్లూడబ్లూ.టిఎస్‌బిసిస్టడిసర్కిల్.సిజిజి.గౌట్.ఇన్ రిజిస్ట్రేషన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమానికి బిసి అభ్యర్దులు అర్హులన్నారు.అభ్యర్దుల తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.5లక్షల లోపు ఉండాలన్నారు.ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా 30మంది అభ్యర్దులను ఎంపిక చేసి ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని వారు తెలిపారు.మరింత సమాచారం కొరకు 08742.227427,9573859598,9441931359కు సంప్రదించగలరు. ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్‌ను 31.03.24న ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో నిర్వహిస్తారని వారు తెలిపారు.



## వందేభారత్ రైలును ప్రారంభించిన మేయర్

**కార్పొరేషన్, మార్చి 12, ప్రభాతవార్త:-**
సికింద్రాబాద్ టు విశాఖపట్నం వెళ్లే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రెండవ లైన్‌ను మంగళవారం ఖమ్మంనగర మేయర్ పునకొల్లు నీరజ ఖమ్మం రైల్వేస్టేషన్‌లో జెండా ఊపి ప్రారంభించారు.తొలుత ప్రధానమంత్రి నరేంద్రమోడీ వర్చువల్‌గా మంగళవారం పలు రైళ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేయర్‌తో పాటు పద్మశ్రీ వనజీవి రామయ్య, ఫ్రీడం ఫైటర్ వెంకటా సుబ్బారెడ్డి, ప్రార్ధమేస్,కాకాడే వి.రవికాంత్, ఎండి.జఫర్, ఎన్.వి.ప్రసాద్, ఆర్‌పిఎఫ్ సిఐ శ్రీనివాస్‌రెడ్డి, జిఆర్‌పి సిఐ వెంకటేశ్వర్లు, ప్రసన్నకుమార్, శ్రీనివాస్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు





### ముఖ్య అతిథిగా నగర మేయర్ పునకొల్లు నీరజ

**కార్పొరేషన్,మార్చి12, ప్రభాతవార్త:-**
అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను భక్తరామదాసు కళాక్షేత్రంలో ఖమ్మంజిల్లా మహిళా శిశు దివ్యాంగుల,వయోవృద్దుల సంక్షేమ శాఖ అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం నగర మేయర్ పునకొల్లు నీరజ పాల్గొని జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పోషణ పక్వాడ పోస్టర్‌ను ఆవిష్కరిం చారు. మహిళా దినోత్సవం సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళలు రాణించాలని మగవారితో సమానంగా అన్ని ఉపాధి రంగాలలో రాణించాలని కోరారు. మహిళలు వారి ప్రతిభను వెలుగులోకి తీసుకు రావాలని తెలిపారు. కుటుంబంలో మహిళ పాత్ర ఏ విధంగా ఉంటుందో అనేక రకాలుగా వివరించారు. మహిళలకు పోలీస్‌స్టేషన్లు సఖీ కేంద్రాలు, షీటీమ్‌లు, ఇలా మహిళలకు అనేక చట్టాలున్నాయని వివరించారు.వాటి గురించి తెలసు కోవాలని కోరారు.వివిధ రంగాల్లో రాణి ంచిన మహిళలకు శాలువాతో సత్కరించి బహుమతులు అందించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఐపిఎస్ మౌనిక, ఉప మేయర్ పాతిమా జోహార్ ముక్తారా, భారతి, భూలక్ష్మి, బి.సిడిపివో రాంగోపాల్‌రెడ్డి డిస్ట్రిక్ ఆఫీ సర్, అంగన్ వాడీ కార్యకర్తలు టీచర్లు పాల్గొన్నారు.

## పరిశోధన, ప్రాజెక్టులపై విద్యార్థులకు అవగాహన

**ఖమ్మం కల్చరల్,మార్చి 12, ప్రభాతవార్త:-**



విద్యార్థులు భవిష్యత్తులో చేయబోయే పరిశోధన ప్రాజెక్టుల తీరు తెన్నులు,అద్యయన పద్దతులపై మంగళవారం నాడు ఎస్‌ఆర్‌బిజిఎన్‌ఆర్ కళాశాల ఐక్యూఏసి విభాగం ఆధ్వర్యంలో ఒక రోజు వర్క్‌షాప్‌ని నిర్వహించారు.పరిశోధనకు ఎంచుకున్న అంశంపై సమాచార సేకరణ,క్షేత్ర పర్యటన,డేటా సేకరణ,క్రోడికరణతో పాటు ఇంతకు మందు సంబంధిత అంశాలపై ఏమైనా పరిశోదనలు జరిగియా, వాటి నమూనాల పరిశీలన, అనుశీలన చేయాలని వక్తలు విద్యార్దులకు సూచించారు.అదే విధంగా ప్రాజెక్టు రిపోర్టు తయారిలోని దశలను తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలని కళాశాల ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ డా.ఏ.ఆర్.సత్యవతి తెలిపారు.స్టూడెంట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా ఒక రోజు కార్యశాల నిర వ్రహించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వివిధ అంశాలపై డా.బి.వీరబ్రహ్మం, డా.ఎస్.నారాయణస్వామి, డా.ఎస్.రమేష్, డా.డి.శ్రీనివాస్ వివరించారని తెలిపారు. కామర్స్ విభాగం అధ్యాపకులు డి.సుజాత,శ్యామల,దివ్య,రాంప్రసాద్ పాల్గొన్నారు.

## మంచుకొండలో రహదారి నిర్మాణానికి శ్రీకారం

**రఘునాథపాలెం, మార్చి12, ప్రభాతవార్త:-**
రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో సిమెంట్ రహదారి నిర్మాణానికి మంగళవారం భూమిపూజ చేసి శ్రీకారం చుట్టారు. వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత, జౌళి,శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలతో రూ.15లక్షలు నిధులు మంజూరయ్యాయి.మంత్రి చొరవ తీసుకోవడంతో ఎట్టకేలకు ఈ గ్రామంలోనే రహాదారులకు మహర్దశ పట్టింది.మండల కాంగ్రెస్ కమిటి ఆర్గనైజర్ వాంకడోత్ దీప్లానాయక్ ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు భూక్య భద్రునాయక్, దంతబోయిన శ్రీను, భూక్య లింగానాయక్,షేక్ లాల్ జానీ రసూల్ మీరా,గుండ్రేటి నాగేశ్వరరావు, హరనాధ్‌బాబు, ఉపేందర్ హరిదాస్‌నాయక్ మంత్రి తుమ్మలకు కృతజ్ఞత తెలిపారు.

## పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఆదేశాలు

**ఖమ్మం,మార్చి12, ప్రభాతవార్త:-**
పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు.మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అదనపు కలెక్టర్,అర్డీవోలు,తహశీల్దార్లతో పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు.జిల్లాలో 10273 దరఖాస్తులు ధరణిలో పెండింగ్‌లో ఉండగా మొత్తం 4180 దరఖాస్తులు పరిష్కరించినట్లు, ఇందులో 2496 దరఖాస్తులు ఆమోదించగా,1684 దరఖాస్తులు తిరస్కరణకు గురైనట్లు తెలిపారు.మిగులు పెండింగ్ దరఖాస్తులు యుద్ధ ప్రాతిపదికన పరిష్కార



చర్యలు చేపట్టాలన్నారు.దరఖాస్తుల పరిశీలనలో రికార్డులు ముఖ్యమని ఆయన తెలిపారు.ప్రతి దరఖాస్తుకు ఇసి ఉండాలన్నారు.లింక్ డాక్యుమెంట్లు పరిశీలించాలన్నారు.తొలగింపు ఉత్తర్వులకు డాక్యుమెంట్లు, స్పీకింగ్ ఆర్డర్లు, వివరణలతో సమర్పించాలన్నారు.టిఎం-33 మాడ్యూల్‌కు సంబంధించి దరఖాస్తులు మొదటగా పరిష్కరించాలని మాడ్యూళ్ల ప్రకారం దరఖాస్తుల పరిష్కారం సులువవుతుందని ఆయన తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్‌నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్,యువరాజ్ ఖమ్మం ఆర్డివో జి.గణేష్,ఎస్డీసి ఎం.రాజేశ్వరి,తహశీల్దార్లు, ధరణి ఓఎస్డీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి 2000బ్యాచ్ కానిస్టేబుళ్ల ఆర్థిక సహాయం

**క్రైం, ఖమ్మం,మార్చి12,ప్రభాతవార్త:-**



2000బ్యాచ్‌కి చెందిన భూక్య లోక్‌చంద్ ఈ ఏడాది ఫిబ్రవరి 4న అనారోగ్యంతో మరణించాడు.తోటి బ్యాచ్ కానిస్టేబుళ్లు మరియు పోలీస్ అధికారులు మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి అండగా నిలబడి తమ వంతు సహాయంగా 2,27,000రూపాయల చెక్‌ను మంగళవారం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ చేతుల మీదుగా లోక్‌చంద్ సతీమణి జ్యోతికి చెక్కును అందజేశారు.

## అన్నదాన కార్యక్రమం

**కార్పొరేషన్, మార్చి 12, ప్రభాతవార్త:-**
జెడ్పి సెంటర్ ప్రాంతంలో గల పోలాస్ ప్రాంగణంలో మంగళవారం జైశ్రీమన్నారాయణ శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ జీయరు స్వామి వారి మంగళాశాసనములతో సీనియర్ పత్రికా పంపిణీ దారుడు,స్వాతంత్ర సమరయోధులు శ్రీమాన్ పోలా నాగయ్య గుప్తా,రాధా గార్ల దివ్యస్మృతితో వారి జ్ఞాపకార్ధంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ అన్నదానంలో



500మంది పాల్గొని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో పోలా శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




మణుగూరు, మణుగూరు క్రైం, పినపాక, అశ్వాపురం, కరకగూడెం

# ప్రజాదీవెన సభ విజయవంతం పట్ల కృతజ్ఞతలు

**-పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 12 :* మణుగూరులో ప్రజాదీవెన సభ విజయవంతం చేసినందుకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మంగళవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు ప్రజాభవన్‌లో విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తొలిసారిగా మణుగూరు విచ్చేస్తున్నారని సభకు



పెద్ద సంఖ్యలో ప్రజలు, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలి వచ్చి కాంగ్రెస్ పార్టీ పట్ల మరింత అభిమానాన్ని చాటారని అన్నారు. ప్రజలు, అభిమానులు స్వచ్ఛందంగా సీఎం సందేశం వినేందుకు భారీ సంఖ్యలో తరలిరావడంతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయిందన్నారు. ప్రజాదీవెన సభ విజయవంతానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ప్రజాప్రతినిధులకు, కార్యకర్తలకు ఆయన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 12 :*



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్ నందు కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆడపడుచులకు మంజూరైన 16 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ కృష్ణ, ఆర్ఐ లీలావతి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు రైల్వేస్టేషన్‌లో వసతులు కల్పించాలి

**-ప్రయాణికులకు గదులు ఏర్పాటు చేయాలి**

**-పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 12 :*



మణుగూరు రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు మౌళిక వసతులు, రూంలు ఏర్పాటు చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు రైల్వే స్టేషన్‌లో రైల్వే ప్రాజెక్టుల ప్రారంభోత్సవ వేదికలో భాగంగా ఏర్పాటు చేసిన గూడ్స్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైల్వే విభాగాల్లో, అన్ని రంగాల్లో ముందుకుపోవడానికి కృషి చేస్తూ రూ.85వేల కోట్ల ప్రాజెక్టులను వీడియోకాన్ఫరెన్స్ ద్వారా శంకుస్థాపనలు, 10 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఇతర రైల్వే సేవలు జెండా ఊపి ప్రారంభించి భారతదేశ ప్రజలకు అంకితం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పినపాక నియోజకవర్గం ప్రజల తరుపున అభినందనలు తెలిపారు. మణుగూరు రైల్వే స్టేషన్‌లో మిగిలిపోయిన మౌళిక వసతులు కల్పించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు. భద్రాచలంలోని శ్రీరామచంద్రమూర్తిని దర్శించుకునేందుకు పాండురంగాపురం నుండి సారపాక వరకు రైల్వే మార్గం నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు రజినీస్‌కుమార్ మీనా, గిరియా, జేమ్స్‌పాల్, ప్రసాద్, వీరన్న, జోక్యం, శిరీష, దండు రాణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పీరినాకి నవీన్, కాటిబోయిన నాగేశ్వరరావు, గుడిపూడి కోటేశ్వరరావు, చందా సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

## సింగరేణి జీఎంను కలిసి ఏఐటీయూసీ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 12 :* సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఓసీ-2 కార్మికులకు కన్వేయన్స్ సౌకర్యం కల్పించాలని, అన్ని మైన్, డిపార్ట్‌మెంట్ల వద్ద మహిళ ఉద్యోగులకు రెస్ట్ రూంలు నిర్మించాలని కోరుతూ ఏరియా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జీఎం కార్యాలయంలో జీఎం దుర్గం రామచందర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్, మేకల ఈశ్వర్, జి.గంగాధర్, ఆవుల నాగరాజు, సురేందర్, రాజశేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు.



## ఏజెన్సీలో రియల్‌ఎస్టేట్ వ్యాపారం చట్ట విరుద్ధం

**-ప్రభుత్వ, అసైన్డ్ భూమి క్రయ విక్రయాలు చెల్లవు**

**-మణుగూరు తహసీల్దార్ వి.రాఘవరెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 12 :*



ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టం అమలులో ఉన్నందున రియల్ ఎస్టేట్ వ్యాపారం చట్ట విరుద్ధమని ప్రభుత్వ భూమి అమినా కాని కొన్న కాని చట్టపరమైన చర్యలు తప్పవని మణుగూరు తహసీల్దార్ వి.రాఘవరెడ్డి అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మండలం మల్లారం రెవెన్యూ గ్రామంలోని సర్వే నెం.49లో 1.35 గుంటలు ప్రభుత్వ భూమి ఆక్రమణ తొలగించి రెవెన్యూ అధ్వర్యంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మల్లారం రెవెన్యూ గ్రామంలోని సర్వే నెం.49లో ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములు రెవెన్యూ సిబ్బందితో క్షేత్రస్థాయిలో పరిశీలించి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూమి రెవెన్యూ స్వాధీనం చేసుకోవడం జరిగిందని అన్నారు. 1/70 చట్టం, పీటీటీ చట్టం పరిరక్షణ తమ బాధ్యత అని అన్నారు. ప్రభుత్వ, అసైన్‌మెంట్ భూముల్లో క్రయ విక్రయాలు చెల్లనేరవు అన్నారు. ఆర్ఐలు లీలావతి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## పినపాక పెండింగ్‌లో అభివృద్ధి పనులు మంజూరు చేయాలి

**-సీఎం రేవంత్‌రెడ్డికి సీపీఐ నాయకుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 12 :*



పినపాక నియోజకవర్గంలో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులు మంజూరు చేయాలని కోరుతూ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో మణుగూరుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతి పత్రం అందజేసినట్లు మంగళవారం ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యచారి తెలిపారు. పినపాక ఏజెన్సీలోని అన్ని మండలాల్లో అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని ఏజెన్సీపైన ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రంలో వివరంగా పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

**-పినపాక ఎమ్మెల్యే పాయంకు కాంట్రాక్టు కార్మికుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 12 :* సింగరేణి సంస్థ కాంట్రాక్టు కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్‌లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎ.మంగీలాల్, గురుమూర్తి, జి.నాగేశ్వరరావు, శివరామకృష్ణ, బ్రైసన్, నాగరాజు, ప్రదీప్, వెంకన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా నిలిచిన నేతలు

*అశ్వాపురం,మార్చి12,ప్రభాతవార్త.* రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందు మణుగూ రులో నిర్వహి ంచిన రాహుల్‌గాంధీ సభకు వెళ్తూ ట్రాక్టర్ ప్రమా దంలో మృతిచెందిన జగ్గారం గ్రామానికిచెందిన సోడె వెంకటేశ్వర్లు మృతిచెందగా మృతుని కుటుంబానికి కాంగ్రెస్ ఎల్లవేళలా అండగా వుంటుందని అదేరోజు పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు.ఎన్నికల అనంతరం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఉమ్మడి ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య ఎంపీపీ ముత్తినేని సుజాత చేతులమీదుగా మృతుని కుటుంబసభ్యులకు ఆర్థికసాయం అందజేశారు.సోమవారం భద్రాచలంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రెవెన్యూ సమాచార గృహనిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతులమీదుగా మృతుని భార్య సోడె సత్తెమ్మకు ఇందిరమ్మ ఇల్లు పట్టా అందజేశారు.ఈ సందర్భంగా ఆమె సీఎంకు పొంగులేటికి పాయం వెంకటేశ్వర్లుకు తుళ్ళూరి బ్రహ్మయ్యకు కృతజ్ఞతలు తెలిపింది.

## పాఠశాలకు సౌండ్ సిస్టం వితరణ

*అశ్వాపురం,మార్చి12,ప్రభాతవార్త.*



అశ్వాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1985.86వదవతరగతి పూర్వవిద్యార్థులు 35వేల రూపాయల విలువైన సౌండ్ సిస్టంను మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యోగితావాణికి అందజేశారు.ఈ కార్యక్రమంలో తుళ్ళూరి ప్రకాష్ నక్కబోయిన వెంకటరమణ రామదాసు బోయపాటి సావిత్రి గడల నాగమణి ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మానవహక్కులు మహిళా శిశుసంరక్షణ సమితిసభ్యులు

*అశ్వాపురం,మార్చి12,ప్రభాతవార్త.* ఆకలితో అలమటిస్తున్న నలుగురు యాచకులకు భోజనాలు అందజేసి జాతీయ మానవహక్కులు మహిళా శిశుసంరక్షణ సమితిసభ్యులు మానవత్వం చాటుకున్నారు.మంగళవారం కొత్తగూడెంలోని జాతీయ మానవహక్కులు మహిళా శిశుసంరక్షణ సమితి ప్రధాన కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు కె వీరభద్రమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశం ముగించుకొని మణుగూరు వెళ్తుండగా జగ్గారం మిట్టగూడెం తోగ్గూడెం ఆంజనేయస్వామి ఆలయంవద్ద ఆకలితో అలమటిస్తున్న నలుగురు యాచకులకు భోజనాలు మంచినీరు అందజేశారు.ఈ సందర్భంగా వీరభద్రమ్మ మాట్లాడుతూ ఎలాంటి ఆదరణకు నోచుకోని అభాగ్యులను ప్రభుత్వం చేరదీసి ఆశ్రమాలలో ఆశ్రయం కల్పించాలన్నారు.ఇంటినుండి గెంటివేస్తున్న వృద్ధుల కుటుంబసభ్యులపై కేసులు నమోదు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ సంయుక్త కార్యదర్శి రంగబాబు పాల్గొన్నారు.



# అర్హులైన పేదవారందిరికీ ఆరు గ్యారెంటీలు: ఎమ్మెల్యే

**-రూ.కోటి అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

<u>ఇల్లెందు, ప్రభాతవార్త:</u>

అర్హులైన ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న ఆరు గ్యారెంటీలను అందజేస్తామని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఇల్లెందు మండలంలోని పలు గ్రామాల్లో రూ.కోటి నిధులతో అంతర్గత రహదారుల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. మండలంలోని ధనియాలపాడు, మిట్టపల్లి తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే అంతర్గత రహదారులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి అంతర్గత రహదారులను ఏర్పాటు చేస్తామని అన్నారు. గ్రామాల్లో రహదారులు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రజలు తీసుకొస్తే వెంటనే అంతర్గత రహదారుల నిర్మాణాన్ని



చేపడుతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లోనే ఇచ్చిన హామీలను అమల్లోకి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారెంటీల అమలుతో లబ్ధిపొందుతున్న పేద ప్రజల మోముల్లో ఆనందం వెల్లివిరిస్తుందని అన్నారు. అర్హులై ఉండి ఎవరైనా ఆరుగ్యారెంటీలకు ఎంపికకాకపోతే స్థానిక మండల కార్యాలయానికి వెళ్లి తమ వద్ద ఉన్న ధృవీకరణ పత్రాలను అందజేస్తే పరిశీలించి ఎంపిక చేస్తారన్నారు. రాష్ట్రంలోని మహిళల అభ్యున్నతికై ప్రవేశపెట్టిన అభయహస్తం ఆరు గ్యారెంటీలలో మహిళలకు ఉచిత బస్సుప్రయాణం, రూ.10లక్షల ఆరోగ్య శ్రీ, రూ.500కే గ్యాస్ సిలెండర్, 200యూనిట్లలోపు వారికి జీరో బిల్లు, ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు చేయూత వంటి గొప్ప పథకాలను తీసుకొచ్చామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధికి నిరంతరంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఇల్లెందు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి పేదవాడికి ఈ ఆరుగ్యారెంటీలను అమలు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబందించి మొదటి విడతలో ఇంటి స్థలం ఉన్నవారికి రూ.5లక్షలను, ఇంటిస్థలం లేని వారికి ఇంటిస్థలాన్ని కేటాయించి రూ.5లక్షల ఆర్థిక సహాయాన్ని ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోనగర్ యూనియన్‌కు స్థలకేటాయింపుకు కృషి చేస్తా: ఎమ్మెల్యే

<u>ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:</u>

వెల్డింగ్, టింకరింగ్, పెయింటింగ్, లారీ మెకానిక్స్, ఆటో మెకానిక్స్, ఎలక్ట్రీషియన్స్ ఇలా 17 విభాగాలతో కూడిన ఆటోనగర్ ఆల్ మెకానికల్ వర్క్స్ యూనియన్‌కు స్థల కేటాయింపునకు కృషి చేస్తానని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు. మంగళవారం ఆటోనగర్ ఆల్‌మోటార్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యూనియన్ నాయకులు తెలిపిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ముందుగా యూనియన్ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలోకి బారీ వాహనాలు లారీలు, ట్రాక్టర్‌లు ఆంక్షల నేపథ్యంలో రాకపోవడంతో పట్టణంలో ఉన్న అన్ని విభాగాల కార్మికులు ఇబ్బందులు



పడుతున్నారన్నారు. కార్మికులు పనులు లేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని కుటంబ పోషణ సైతం కష్టతరంగా మారిందని తెలిపారు. నాలుగేళ్ల క్రితం యూనియన్‌ను స్థాపించుకుని ఐక్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. గత పాలకులు స్థలకేటాయింపుకై హామీ ఇచ్చి విస్మరించారని పేర్కొన్నారు. ఆటోనగర్ ఆల్ మోటార్ వర్కర్స్ కార్మికుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని స్థలాన్ని కేటాయిస్తే అందరం ఒకే వద్ద షాప్‌లను ఏర్పాటు చేసుకుని పనులను చేసుకుంటామన్నారు. స్పందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య యూనియన్‌కు 1/70 యాక్ట పరిధిలో కాకుండా మున్సిపాలిటీ పరిధిలో స్థలం ఉంటే ఖచ్చితంగా కలెక్టర్‌తో మాట్లాడి ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని విభాగాలు ఒకే వద్ద ఉంటే పనులు చేయించుకునే యజమానులకు సైతం సులభతరంగా ఉంటుందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, చిట్టిబాబును పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అక్కిరాజు గణేశ్, ప్రసాద్, సదానందం, యూనియన్ నాయకులు మల్లేశ్, సంజీవ్, పోలు శ్రీనివాస్, షఫీ, అజీమ్, అబ్దుల్‌బారి, యాకూబ్, గౌస్, రఫి, ఖాదర్, సుందర్‌రావు, సలీం తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక బడ్జెట్ వ్యయం రూ.15,76,15,000

<u>ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:</u>

ఇల్లెందు పురపాలక సంఘం 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.15,76, 15000తో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మంగళవారం పురపాలక సంఘం సమావేశానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు హాజరయ్యారు. ఇల్లెందు పురపాలక సంఘం వచ్చే ఆర్థిక సంవత్సరంనకు సంబందించి వివిధ విభాగాలకు కేటాయించిన బడ్జెట్‌ను వివరించారు.




మున్సిపాలిటీ పౌరుగు సేవలలో పనిచేసే నీటి సరఫరా,ఎలక్ట్రిసిటీ, కార్యాలయ సిబ్బంది వేతనాలకు రూ.2కోట్ల68లక్షలు, పారిశుద్ధ్య నిర్వహణకు రూ.84లక్షల 30వేలు, విద్యుత్ చార్జీలు రూ.93లక్షలు, ఈఈఎస్ఎల్ చెల్లింపులు రూ.15 లక్షలు, 10./. హరిత బడ్జెట్‌కు రూ.63లక్షలు, ఇంజినీరింగ్ వ్యవస్థ నిర్వహణకు రూ.78లక్షల 50వేలు, సాధారణపరిపాలనవ్యయంకు 77లక్షల 30వేలు, పట్టణ ప్రణాళిక విభాగం ఖర్చు లు రూ.4లక్షలు, వివిధ ప్రభుత్వ గ్రాంట్ల ఖర్చులు రూ.8కోట్ల 32లక్షలని తెలి పారు. ఈ బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపిం దని పేర్కొన్నారు. పురపాలక అభివృద్ధికి పూర్తి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల చేయూతను అందిస్తుందని ఎమ్మెల్యే కోరం అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## కొమరారంను మండలంగా ప్రకటించాలి

<u>ఇల్లెందు రూరల్, ప్రభాతవార్త:</u>



ఇల్లెందు మండల పరిధిలోని కొమరారంను ప్రత్యేక మండలంగా ప్రకటించాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు జోగి కృష్ణ, మూడు మాలు, పాపయ్య ఎమ్మెల్యే కోరం కనకయ్యను కోరారు. మంగళవారం మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యేను కలిసి వారు మండలంలోని పలు సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేశారు. కొమరారంను మండలంగా ప్రకటించాలని, పోడు భూములకు పట్టాలివ్వాలని, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు పేర్కొన్నారు.

## 15వ విడుత ఉపాధిహామీ తనిఖీ గ్రామసభలు

<u>అశ్వాపురం,మార్చి12,ప్రభాతవార్త.</u>

మండలంలోని మల్లెలమడుగు రామచంద్రాపురం నెల్లిపాకబంజర మిట్టగూడెం పంచాయతీలలో మంగళవారం 15వ విడుత సామాజిక తనిఖీ గ్రామసభలు ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో నిర్వహించారు. 01ఏప్రిల్ 2022నుండి 31మార్చి 2023వరకు ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీలు నిర్వహించిన తనిఖీల బృందం గ్రామసభలలో వివరించారు.మల్లెలమడుగు పంచాయతీలో ఉపాధి పనులకు వెళ్ళనివారికి మస్టర్లు వేసినట్లు తెలంగాణ క్రీడా ప్రాంగణానికి బృహత్ పల్లెప్రకృతి వనంకు అధికనిధులు వెచ్చించినట్లు కొంతమంది ఇంకుడుగుంతలు పూడ్చినట్లు రిజిస్టర్లు నమోదు చేయలేదని గుర్తించారు. మల్లెలమడుగు గ్రామసభలో ఎంపీటీసీ బేతం రామకృష్ణ ప్రత్యేక అధికారి బి స్వర్ణ ఎంపీడీఓ వరప్రసాద్ ఏపీఓ సీతారామయ్య ఇసి విజయకుమారి ఎస్ఆర్‌పీ గాజుల రాజు డిఆర్‌పి స్రవంతి విఎస్ఎలు నాగమణి మల్లేశ్వరి పంచాయతీ కార్యదర్శి జ్యోతిరెడ్డి టెక్నికల్ అసిస్టెంట్లు వెంకటేశ్ స్వరూప రాణి ఫీల్డ్ అసిస్టెంట్ వేల్పుల అమృత ఉపాధి కూలీలు పాల్గొన్నారు.




## ఐదో తరగతి విద్యార్ధులకు ప్రతిభా పరీక్ష



<u>ఇల్లెందు రూరల్, ప్రభాతవార్త:</u>

ఇల్లెందు మండలంలోని వివిద పాఠశాలలో చదువుతున్న ఐదో తరగతి విద్యార్ధులకు ప్రతిభా పరీక్షను స్థానిక ఎంఈవో కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఎమ్ఈవో పిల్లి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ముందుగా కాంప్లెక్స్ స్థాయిలో పాఠశాలల్లో ఐదో తరగతి విద్యార్ధులకు ప్రతిభా పరీక్షలను నిర్వహించామని తెలిపారు. ఈ పరీక్షలలో పాఠశాల స్థాయిలో 1,2,3 స్థానాలలో నిలిచిన 7 కాంప్లెక్స్‌ల 21 మంది విద్యార్ధులకు మండల స్థాయిలో ప్రతిభ పరిక్షలను నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్ధులకు చిన్నతరగతుల నుంచే ప్రతిభ పరీక్షలను నిర్వహించి వారిలోని ప్రతిభను వెలికితీయడం ఎంతో హర్షణీయమన్నారు. ప్రతిభ పరీక్షలో పాల్గొన్న విద్యార్ధులకు ప్రోత్సాహకాలుగా ఇంగ్లీష్ తెలుగు నిఘంటువును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి టివిఆర్ యన్ స్వామి, కార్యాలయ సిబ్బంది ఆనంద్, సురేశ్, రవి, రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఆటోనగర్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



<u>ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:</u>

ఇల్లెందు ఆటోనగర్ ఆల్‌మోటార్ వర్క్ యూనియన్ నూతన కమిటీని ఎమ్మెల్యే సమక్షంలో ప్రకటించారు. యూనియన్ గౌరవ అధ్యక్షులుగా ఎమ్మెల్యే కోరం కనకయ్య, అధ్యక్షుడిగా కొండా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గొల్లమందల మల్లేష్, కోశాధికారిగా పోలు శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా యం.ఏ.షఫీ, యం.డి.అజీమ్, గౌరవ సలహాదారులుగా యస్.డి అబ్దుల్‌బారి, యస్.కె.యాకూబ్, యస్.కె.గౌస్, ఉపాధ్యక్షులుగా యండి.రఫీ, యస్.కె.ఖాదర్, సంయుక్త కార్యదర్శులుగా ఏ.సుందర్‌రావు, యం.ఏ.సలీం, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా పి.నాగేశ్వర్‌రావు, యం,విజయ్, యస్.కె.హుస్సేన్, పి.రమేశ్,య్‌స్.కె.రఫీలను ఏకగ్రీకవంగా ఎన్నుకున్నట్లు యూనియన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు కొండా శ్రీనివాస్ మాట్లాడుతూ యూనిన్‌లో అన్ని విభాగాలకు సంబందించి మొత్తం 250మంది సభ్యులున్నారని తెలిపారు. ప్రతి నెల సభ్యులు అందించే రూ.200 సభ్యత్వంతో సమకూర్చుకునే నిధులతో సంఘంలో ఎవరికైనా అనారోగ్యంతోగాని, ప్రమదావ శాత్తు మరణించినా వారి కుటుంబానికి రూ.30వేలకు పైగా ఆర్థిక సహాయాన్ని చేస్తూ వస్తున్నామని అన్నారు. యూనియన్ సభ్యులమంతా ఐక్యతతో ఎటువంటి సమస్యలు తలెత్తిన అందరం ఐక్యంగా సమస్యలను పరిష్కరించుకుంటున్నామని తెలిపారు. భవిష్యత్తులో యూనియన్‌కు స్థలకేటాయింపుకై, ప్రభుత్వం ద్వారా అమలయ్యే సంక్షేమ పథకాలను సభ్యులకు అందించేందుకు స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకెళ్లి అందిరికీ అందేలా కృషి చేస్తామని అన్నారు.



# 'ఇంటింటికి మీ ఎంఎల్ఏ నినాధంతో చెక్కుల పంపిణీ

*దమ్మపేట రూరల్, (ప్రభాతవార్త :*
మండలంలో మంగళవారం ఎమ్మెల్యే జారె నారాయణ మందలపల్లి, అల్లిపల్లి,వడ్లగూడెం, రంగువారిగూడెం, ఆఖినేపల్లి, చీపురుగూడెం, జలవాగు ,మారప్పగూడెం,కొత్తూరు,గ్రామాలలో పర్యటించి కళ్యాణలక్ష్మీ చెక్కులను షుమారుగా 25 మంది లబ్ధిదారులకు నేరుగా అందించారు. రంగువారి గూడెం లో ఇటీవల రోడ్ ప్రమాదంలో గాయపడిన గుడికందుల సతీష్ ను పరామర్శించి, ఆర్థికంగా సహాయం అందించారు. ఇదే గ్రామంలో ఇంటి స్లాబు విరిగిపడి వెన్నెముక చిట్లంటంతో మంచానికి



పరిమితమైన యర్రా రాంబాబు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ప్రజా ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ జాబితా తయారు చేస్తూ, అర్హులైన లబ్ధిదారులకు తప్పకుండా ఇందిరమ్మ ఇంటిని అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్,



ఆర్ ఐ వెంకట్, ఆయా పంచాయితీల కాంగ్రెస్ నాయకులతో పాటుగా మండల కాంగ్రెస్ నాయకులు ఎంపిపి సోయం ప్రసాద్,యర్రా వసంతరావు, పర్వతనేని ప్రసాద్, రావు గంగాధర రావు, చామర్తి గోపిశాస్త్రి, కొయ్యల అచ్యుతరావు, సైదా, శ్రీనివాసరెడ్డి, పాల్గొన్నారు.




## పదవతరగతిలో వందశాతం ఫలితాలు సాధించాలి.

*దమ్మపేట రూరల్ (ప్రభాతవార్త :*



తాను ఉపాధ్యాయుడిగా పనిచేసిన చీపురుగూడెం ఆశ్రమ పాఠశాలలో శాసనసభ్యులు జారె ఆదినారాయణ మంగళవారం కొద్దిసేపు తన పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఇదే పాఠశాలలో పిఇటి టీచర్గా విధులు నిర్వహించే సమయంలో అప్పటి విద్యార్థులు అందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపాధ్యాయుల పట్ల మెలిగే వారని అన్నారు. ఈ నెల 18 నుండి జరగబోయే పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులందరూ క్రమశిక్షణతో పరీక్షలకు హాజరై వందకు వందశాతం ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు అందిస్తున్న మెనూ గురించి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు పాఠ్యాంశాలపై ఎంతైతే మక్కువ చూపుతున్నారో ,అంతకు రెండింతలు క్రీడల పట్ల కూడా ఆసక్తిగా ఉండాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ఉపాధ్యాయుల సూచనమేరకు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎచ్ ఎం భద్రమ్మ, వార్డెన్, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పాదెం వీరయ్యకు ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించాలి

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



గత 36 ఏళ్ళుగా కాంగ్రెస్ పార్టీని తన భుజాలపై మోస్తూ ఎన్నో ఏళ్ళుగా పార్టీ కోసం నిక్కచ్చిగా, నికార్సు గా కాంగ్రెస్ పార్టీ జెండానే తన అజెండాగా తన ఊపిరిగా భావిస్తున్న భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య పట్ల పార్టీ హై కమాండ్ తోడ్పాటు నివ్వాలని, ప్రభుత్వంలో రాష్ట్ర కార్యవర్గంలో సముచిత స్థానం కల్పించాలని, కాంగ్రెస్ శ్రేణులుగా అధిష్టానానికి విన్నవిస్తున్నానని పినపాక కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జ్ దునుకు రాము మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## గుండెపోటుతో ఆర్టీసీ మెకానిక్ మృతి



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*
దుమ్ముగూడెం మండల పరిధిలోని తూరుబాక గ్రామపంచాయతీలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన భద్రాచలం ఆర్టీసీ డిపోలో మెకానిక్గా పనిచేస్తున్న బంగారి రవికుమార్ (55) గుండెపోటుతో మంగళవారం మృతిచెందాడు. మృతదేహాన్ని భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, రామకృష్ణాపురంలో గ్రామంలో సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. ఆర్టీసీలో పనిచేస్తూ గుండెపోటుతో మృతిచెందడం బాధాకరమని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు బొల్లి శేఖర్, రామిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విజయసంకల్పానికి తరలిన బీజేపీ శ్రేణులు

*అశ్వాపురం,మార్చి12,(ప్రభాతవార్త.*
హైదరాబాద్లోని ఎల్బీ స్టేడియంలో మంగళవారం కేంద్ర హోం శాఖామంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించే బీజేపీ బూత్ అధ్యక్షుల విజయసంకల్ప సమ్మేళనానికి బీజేపీ శ్రేణులు తరలివెళ్ళారు. నాయకులు ముక్కు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో పార్టీ నాయకులకు కార్యకర్తలకు అమిత్ షా దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. మహబూబాబాద్ పార్లమెంటు సీటును అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలన్నారు .ప్రజల ఆశీర్వాదంతో నరేంద్రమోడీ మూడోసారి దేశప్రధానిగా బాధ్యతలు చేపడతారని ధీమా వ్యక్తం చేశారు. సమ్మేళనానికి వెళ్ళినవారిలో పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి తాటిపాములు ఐలయ్య, పినపాక నియోజకవర్గ కన్వీనర్ పున్నం భిక్షపతి గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఈసాల వెంకటేశ్వర్లు జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల వెంకటేశ్వర్లుఅశ్వాపురం మండల ప్రధానకార్యదర్శులు సున్నం సారయ్య కల్లూరి రామారావు ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గోసుల రాములు మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు నాగమణి మండల అధ్యక్షురాలు సోమ కృష్ణకుమారి మండల కార్యదర్శి కోలా భాస్కర్ సోషల్ మీడియా కన్వీనర్ ఉమ్మ సుధాకర్రెడ్డి బూత్ అధ్యక్షులు పగడాల వెంకటరెడ్డి మణుగూరు టౌన్ అధ్యక్షులు లింగంపల్లి రమేష్ ప్రధాన కార్యదర్శి బీరా రమేష్ కరకగూడెం మండల అధ్యక్షులు గంగనపల్లి నాగేశ్వరరావు సురేష్రెడ్డి పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం



*అశ్వారావుపేట టౌన్, మార్చి 12 (ప్రభాతవార్త:*
రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపుల కార్పొరేషన్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల అశ్వారావుపేటలో మున్నూరు కాపులు సంబురాలు చేశారు. ఈ క్రమంలో స్థానిక రింగ్రోడ్ సెంటర్లో మంగళవారం సాయంత్రం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి అనంతరం బాణసంచా కాల్చారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం తరపున ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నంశెట్టి సత్యనారాయణ, బండారు శ్రీనివాసరావు, రామారావు, నాగబాబు నాయుడు, అప్పారావు, రామచంద్రరావు, అప్పారావు, కొల్లు రమేష్, మట్లకుంట కామేశ్వరరావు, కర్నాటి నాగేశ్వరరావు, కట్ట రాంబాబు, హనుమంతరావు, దాచేపల్లి రాము, రామస్వామి, శ్యామ్, దండాబత్తుల నరేష్, బండారు సాయి, శేఖర్, నాగు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపుల కలలు సాకారం మున్నూరు కాపు కార్పొరేషన్పై హర్షం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్నూరుకాపు కార్పొరేషన్ నియమించి మున్నూరుకాపు కలలను సాకారం చేసిందని మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షుడు పూదోట సూరిబాబు మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో రూ.60లక్షల మంది మున్నూరుకాపుల అభివృద్ధికి దోహదం చేస్తుందని, అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని గతంలో ప్రభుత్వానికి విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయిందని కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా మున్నూరు కార్పొరేషన్ను ఏర్పాటు చేసి ఆత్మస్థైరం పెంపొందించిందని అన్నారు. మున్నూరుకాపు కార్పొరేషన్ కోసం కృషి చేసిన వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య, తదితరులకు మున్నూరుకాపుల తరుపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## చిలకలగండి అమ్మవారి ఆలయంలో వేలం పాట



*అశ్వారావుపేట రూరల్, మార్చి 12 (ప్రభాతవార్త:*
చిలకలగండి ఆలయంలో జరుగు జాతర మహోత్సవాల్లో దుకాణాల ఏర్పాటుకై మంగళవారం ఆలయ ప్రాంగణంలో వేలంపాట నిర్వహించారు. జాతరలో ఏడు రోజుల కాల వ్యవధికి గాను దేవాదాయ ధర్మాదాయ, ఆలయ ఇఒల ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. కాగా ఈ వేలంపాటలో కొబ్బరి కాయలు అమ్ముకునే హక్కును భద్రాచలంకు చెందిన రైతుల పద్మావతి రూ.1,02,000లకు, లడ్డూ పులిహోర అమ్ముకొనే హక్కును భద్రాచలంకు చెందిన దాసరి జయలక్ష్మి రూ.16వేలకు, ఐస్క్రీమ్ కూల్డ్రింక్స్ అమ్ముకొనే హక్కును ఏలూరుకు చెందిన అరవ శ్రీరామ్ రూ.1.60లక్షలకు, కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకొనే హక్కును పర్సా నాగరాజు రూ.35వేలకు పాడుకొని దకి ్కంచుకున్నారు. వీరు ది.05.04.2024 నుండి 11.04.2024 వరకూ ఏడు రోజుల పాటు దుకాణాలు నిర్వహించుకునేందుకు ఈ వేలంపాట జరిగిందని నిర్వాహకులు తెలిపారు.

## 14న దమ్మపేటలో జాతీయ లోక్ అదాలత్

*దమ్మపేట, మార్చి 12 (ప్రభాతవార్త:*
దమ్మపేట కోర్టులో ఈనెల 14వ తేదీన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జరుగుతుందని ఎస్ఐ కిషోర్రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. కోర్టులో జరిగే జాతీయ లోక్ అదాలత్లో యాక్సిడెంట్ కేసులు, సివిల్ కేసులు, చీటింగ్ కేసులు, చిట్ఫండ్ కేసులు, భూ తగాదాలకు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు, ట్రాఫిక్ చలానా, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, కుటుంబ తగాదాలు, బ్యాంకు కేసులు, టెలిఫోన్ కేసులు, కొట్టుకున్న కేసులు రాజీ చేసుకొని కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని మెజిస్ట్రేట్ కల్పించిందని అన్నారు. కావున కోర్టు పరిధిలోని వారు ఈ జాతీయ లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గొత్తికోయ గ్రామాల్లో ఐసిడిఎస్ అధికారుల పర్యటన

*అశ్వారావుపేట అర్బన్, మార్చి 12 (ప్రభాతవార్త:*
దట్టమైన అటవీ ప్రాంతాలైన వలస ఆదివాసీ గొత్తికోయ గ్రామాల్లో ఐసిడిఎస్ అధికారులు మంగళవారం రేగళ్ళ, జిల్లేడుపాక, రెడ్డిగుంపు కాలనీ, చెన్నాపురం ప్రాంతాల్లో పోషణ పక్వాడ్లో పర్యటించిన సిడిపిఒ రోజారాణి వివరాలను నమోదు చేశారు. ఆయా కేంద్రాల పరిధిలోని చిన్నారుల యొక్క వివరాలను నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పద్మావతి, వరలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారు

### ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్




వైరా,మార్చి12,(ప్రభాతవార్త):

వైరా రిజర్వాయర్ సాగునీరు, త్రాగునీరు అనుసంధానం కోసం సీతారామ ప్రాజెక్ట్ కాల్వకు రూ.100కోట్లు నిధులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ తెలిపారు. ఈ పనులను ప్రారంభించేందుకు వైరా రిజర్వాయర్ ఆనకట్ట వద్ద బుధవారం డిప్యూటీ సిఎం మల్లు భట్టీవిక్రమార్క భారీ నీటిపారుదల శాఖామంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి, రెవెన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేయుచున్నారని ఎమ్మెల్యే తెలిపారు. వైరా రిజర్వాయర్‌కు సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలను నింపడం వలన ఈ ప్రాంత రైతులకు సాగునీరు 12 మండలాలకు త్రాగునీరు అందుతుందని తెలిపారు. రిజర్వాయర్ ఆనకట్ట వదనద శంకుస్థాపన సభ స్థలాన్ని ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని కోరారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా వైరా రిజర్వాయర్ అనుసంధానం చేయడంతో నిత్యం రిజర్వాయర్‌కు పూర్తిస్థాయి నీటిమట్టం ఉంటుందని తెలిపారు. ఈ ప్రాంత రైతుల కల సాకారం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా నాయకులు దాసరి దానియేలు, వెంకటనర్సి రెడినద, బొర్రా రాజశేఖర్, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, కట్ల రంగారావు, కట్ల సంతోష్, పమ్మి అశోక్, మచ్చా బుజ్జి, సీతారాములు, దొడ్డా పుల్లయ్య, ఇరిగేషన్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రైతునేస్తాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల






కొణిజర్ల,మార్చి12,(ప్రభాతవార్త):

రైతునేస్తం కార్యక్రమాన్ని వ్యవసాయదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల అన్నారు. గత మార్చి6న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతునేస్తం కార్యక్రమాన్ని దృశ్య పద్ధతిలో రైతువేదిక నందు ప్రారంభించిన సంగతి విధితమే. ఇట్టి కార్యక్రమాన్ని మంగళవారం దృశ్యశ్రవణ పద్ధతి ఆన్‌లైన్ ద్వారా తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి హైదరాబాద్ నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తనికెళ్ల రైతువేదిక నందు జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, ఆయా మండలాల వనయవసాయ అధికారులు, రైతులతో కలిసి పాల్గొనానరు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన రైతునేస్తం కార్యక్రమాన్ని వ్యవసాయదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఇట్టి కార్యక్రమం ప్రతినం మంగళవారం ఉంటుందని, రైతులు ఎవరికైనా వ్యవసాయ పంటలపై సందేహాలు ఉన్నట్లయితే రైతునేస్తం కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు చెప్పే నూతన పంటల సాగు మెళకువలు అడిగి తెలుసుకొని సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఇట్టి సదావకాశాన్ని నియోజకవర్గంలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి మంగళవారం వైరా నియోజకవర్గ రైతులందరూ తనికెళ్ల రైతువేదిక వద్దకు వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆయా మండలాలు ఏఈవోలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏలు శ్రీనివాసరెడినద, సతీష్, ఆయా మండలాల వ్యవసాయ అధికారులు బాలాజీ, పవన్‌కుమార్, నర్సింహారావు, ఉమామహేశ్వర్‌రెడ్డి, వాహిని, హార్టికల్చర్ ఏడి అనిత, హెచ్‌ఓ వేణు, ఆయా మండలాల ఏఈవోలు రైతులు పాల్గొన్నారు.

## జీరో బిల్లు కోసం జనం బారులు

కారేపల్లి,మార్చి 12, (ప్రభాతవార్త) :

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గృహ జ్యోతి పథకం కింద 200ల యూనిట్ల వరకు అర్హులైన వారికి ఉచిత విద్యుత్ ఇస్తామని, జీరో బిల్లులు ఇస్తామని ఆ పథకం అమలు చేస్తున్నారు. కారేపల్లి మండలంలోని పలు గ్రామాలలో పలువురికి జీరో బిల్లులు రాక పోవడంతో మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంల వద్ద జనం బారులు తీరారు. ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది మాట్లాడుతూ..... గృహ జ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ కోసం ధరఖాస్తు చేసుకున్న వారికి, జీరో బిల్లులు రానివారు వారి రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, ప్రజా పాలనలో ధరఖాస్తు సమర్పించిన రశీదు ఇక్కడ ఆన్‌లైన్ చేస్తున్నామని, వారి ఫోన్ నెంబర్‌కు వచ్చిన ఓటీపీ నెంబర్‌తో ఆన్‌లైన్ చేస్తున్నామని తెలిపారు. ఈ ఆన్‌లైన్ ప్రక్రియ వలన వచ్చే నెల నుండి అర్హులైన వారికి జీరో బిల్ వస్తుందని వారు పేర్కొన్నారు.

## ఉపాధి కూలీకు పాముకాటు

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :

దుమ్ముగూడెం మండలంలోని తూరుబాక గ్రామం వద్ద ఉపాధి హామీ పథకంలో కూలీ పనులకు వెళ్ళిన అదే గ్రామానికి చెందిన చిట్టిమళ్ళ దుర్గారాణి అనే మహిళ పాముకాటుకు గురైంది. మంగళవారం ఉదయం ఉపాధి హామీ పనుల నిమిత్తం తూరుబాక గ్రామశివారులో పనులు చేస్తుండగా పాము కాటుకు గురైంది. దీంతో ఆ గ్రామస్తులు పాముకాటుకు గురైన దుర్గారాణిని భద్రాచలం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలిసింది.

## వైరాలో పారా మిలిటరీ బలగాలతో పోలీసు కవాతు



వైరా,మార్చి12,(ప్రభాతవార్త):

వైరా నియోజకవర్గ కేంద్రంలో కేంద్ర పారా మిలిటరీ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రంలోని వైరా పట్టణంలో శాంతినగర్ నుంచి పాత బస్టాండ్ మీదుగా మధిర రోడ్డు వరకు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు మాట్లాడుతూ నియోజకవర్గ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో రాబోయే పార్లమెంటు ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పారా మిలిటరీ బలగాలు పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసేందుకు మేమున్నాం అంటూ కేంద్ర బలాలతో కవాతు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజలు రాజకీయ పార్టీలు నేతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మిలిటరీ బలగాలు, వైరా పోలీసులు పాల్గొన్నారు.




## 10వ తరగతి విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ



కారేపల్లి, మార్చి 12, (ప్రభాతవార్త) :

ఉత్తమ ఫలితాలతో విద్యార్థులు ఉన్నత స్థానం పొందాలని 10వ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ పద్మ మంగళవారం పేర్కొన్నారు. కారేపల్లి మండలం విశ్వనాథపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ఏ పద్మ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సహకారంతో ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.... విద్యార్థుల భవిష్యత్తు అనేది 10వ తరగతి ఉత్తీర్ణతపైనే ఆదారపండి ఉందన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి భయాందోలనలకు గురి కావద్దని సూచించారు. 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు ఆసన్నమైనందున తాను ఉపాధ్యాయుల సహకారంతో పెన్నులు, ప్యాడ్‌లు అందజేశారు. 10వ తరగతి విద్యార్థులు శ్రద్ధగా చదివి, ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రధానోపాధ్యాయులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి శ్రీనివాసరెడ్డి, సిహెచ్ ఉమామహేశ్వర్‌రెడ్డి, వి రమాకుమార్, పి బాలయ్య, బి భారతి, హెచ్ భాస్కర్, ఎస్ జంకీలాల్, విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో సొంతింటి కలలు సాకారం

కారేపల్లి,మార్చి 12, (ప్రభాతవార్త) :

ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కలలు సాకారం అవుతున్నాయని కాంగ్రెస్ నేత నాగండ్ల జగన్ మంగళవారం పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన వారు రేషన్ కార్డు ఉన్న వారు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఆర్థిక ఏడాదిలో 4,16,500ఇల్లు లక్ష్యంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. కాంగ్రెస్ తెచ్చిన గ్యారంటీలను ప్రజలకు చేరే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేస్తారని అన్నారు. త్వరలోనే ప్రభుత్వ మార్గదర్శకాలు, లబ్దిదారుల ఎంపిక ప్రతి నియోజకవర్గంలో 3500గృహాలు మంజూరు చేస్తారని అన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



కారేపల్లి,మార్చి 12, (ప్రభాతవార్త) :

నేటి సమాజంలో ప్రతి ఒక్కరు ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలని అందులో మహిళలు తప్పనిసరిగా ఈ విషయం పైన అవగాహనతో పాటు నైపుణ్యం సైతం కలిగి ఉండాలని కారేపల్లి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ శుక్ల, డిప్యూటీ మేనేజర్ ప్రభాకర్ మంగళవారం పేర్కొన్నారు. మహిళా సాధికారతలో భాగంగాకారేపల్లిలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై కారేపల్లి బ్యాంకు సిబ్బంది అవగాహన కల్పించారు. ప్రస్తుతం పాలక ప్రభుత్వాలు మహిళల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. రుణాలు అందజేసి ఆర్థికంగా నిలదొక్కు కునేందుకు ఈ పథకాలను మహిళలందరూ ఇప్పటికే వినియోగించుకుం టున్నారని, ఈ వినియోగం మరింత ఉన్నత స్థాయికి చేరి మహిళ సాధికారత మరింత పటిష్టంగా ఉండాలన్నారు. యువత ఉపాధి రంగాలపైన దృష్టి సారించినప్పుడే దేశ ఆర్థిక స్థితి మెరుగుపడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో సాధికార సంఘం అధ్యక్షులు, ప్రిన్సిపాల్ ఎండి అక్తర్,సభ్యులు కె అర్చన, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ నాగలక్ష్మీ, ఉపాధ్యాయులు రాంప్రసాద్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ పాలనలోనే పల్లెల అభివృద్ధి

### రూ. కోటి పనులకు భూమి పూజలు చేసిన ఎమ్మెల్యే

సత్తుపల్లి, మార్చి 12, (ప్రభాతవార్త):
మారుమూల గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఇ ందిరమ్మ పాలనలోనే అభివృద్ధి చెందుతాయని, మీరు కోరుకున్న విధంగానే రాష్ట్రంలో ప్రజా పాలన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు చేసిన వాగ్దానాలన్నీ నెరవేర్చుతారని, దానిలో భాగంగా, నన్ను మీరు ఎమ్మెల్యేగా గెలిపించారని, దానికి ప్రతిగా గ్రామాల్లో అభివృద్ధి పనులు మంజూరు చేయించానని ఆమె అన్నారు. సత్తుపల్లి మండలం, రామానగరం గ్రామంలో రూ. 31 లక్షలతో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లు, చెరుకుపల్లి పంచాయతీలోని తురకగూడెం గ్రామంలో రూ. 5.8 లక్షలతో నిర్మించిన పాఠశాల ప్రహరీగోడను, యాతాలకుంట గ్రామంలో రూ. 55 లక్షలతో సీసీ రో డ్లు, సైడ్ డ్రైన్స్, తాగునీటి కోసం పైప్ లైన్లను మంగళవారం ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ ప్రారంభోత్స వాలు, శంకుస్థాపనలు చేయడం జరిగింది. రామానగరంలో రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే రాఘమయి





పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం పై గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల కాలంలోనే ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చేసిన 6 గ్యారెంటీ వాగ్దానాలలో ఇప్పటికే 5 గ్యారెంటీలు అమలు చేయడం జరిగిందని ఆమె అన్నారు. ఆనాడు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నేడు రాష్ట్రం అప్పుల భారిన పడినప్పటికీ ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలతో ఆరు గ్యారెంటీల పథకాలకు కట్టుబడి ఉన్నారని ఆమె అన్నారు. ప్రజలు రాష్ట్రంలో మార్పు కోరుకున్నారని, ప్రజలు కోరుకున్న విధంగానే రాష్ట్రంలో పాలన అందించడానికి కట్టుబడి ఉందన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్, పంచాయతీ ఎన్నికల్లో తనను గెలిపించడానికి ఎంత కష్ట పడ్డారో జరగబోయే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఆమె అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు గతంలో ఉన్న పంచాయతీ పాలకులు తీర్మాణాలు ఇవ్వకపోవడం మూలంగా ఆ గ్రామాల్లో పనుల మంజూరు జాప్యం జరిగిందని, అదే గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ ప్రతినిదులు అయితే అభివృద్ధి కూడా వేగవంతంగా జరుగుతుందని ఎమ్మెల్యే రాఘమయి దయానంద్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడిఓ సిహెచ్ .నాగేశ్వరరావు, ఎంపిపి దొడ్డా హైమావతి, పంచాయతీ రాజ్ జెఇ వెంకటేశ్వర్‌రావు, ఎంపిటిసి ఇ. కృష్ణారావు, కొత్తగూడెం సింగరేణి ఏరియా ఐఎన్‌టియుసీ జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నర్సింహారావు, ఆ పార్టీ మండల అధ్యక్షులు శివ వేణు, ఎండి. కమల్‌పాషా, దొడ్డా శ్రీనివాస్,బత్తుల భరత్, కొలపనేని ధనుంజయ్, రాంప్రసాద్, రామకృష్ణ, తాటి మోహన్‌రావు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.




### మహాదాన అన్నదానానికి వల్లభనేని రూ. 10 వేలు వితరణ



సత్తుపల్లి, మార్చి 12, (ప్రభాతవార్త):
సత్తుపల్లి పట్టణంలోని అయ్యగారి పేటలో వేంచేసి యున్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో భక్తులకు ప్రతి మంగళవారం నిర్వహిస్తున్నటువంటి మహాఅన్నదాన కార్యక్రమంలో భాగంగా వల్లభనేని లక్ష్మీ కుమారుడు వల్లభనేని పవన్ ప్రవీణ్‌లు మంగళవారం ఆలయ కమిటీ వారికి రూ. 10,000 విరాళం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పవన్, ప్రవీణ్‌లు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్‌బాబు, ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్‌రావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మంగళవారం స్వామివారి ఆలయంలో భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ అన్నదాన కార్యమానికి విరాళం అందజేసిన దాతలు పవన్, ప్రవీణ్‌ ఈ సందర్భంగా వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో చల్లగుల్ల కృష్ణయ్య, బొంతు మాధవరావు, నాగల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సాయి స్ఫూర్తిలో సైన్స్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్

సత్తుపల్లి,మార్చి 12, (ప్రభాతవార్త):
మండల పరిధిరలోని బి. గంగారం సాయి స్ఫూర్తి కళాశాలలో సోమ,మంగళవారాలలో రెండు రోజుల పాటు ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ రీసెంట్ ట్రెండ్స్ ఇన్ ఇంజనీరింగ్ మేనేజ్‌మెంట్ సైన్స్‌పై ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌కు ముఖ్య వక్తగా డా. తిరుపీదుల గోపి కృష్ణ, అసోసియేట్ ప్రొఫెసర్ , డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్ అండ్ ఇంజనీరింగ్, స్కూల్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అండ్ కంప్యూటరింగ్ ఆడామా సైన్స్ అండ్ టెక్నాలజీ యూనివర్సిటీ, అడామా -ఇథియోపియా వారిచే నిర్వహించడం జరిగింది. ఈ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ రీసెంట్ ట్రెండ్స్ ఇన్ ఇంజనీరింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సైన్స్‌లో పరిశోధన పండితులు, అధ్యాపకులు, అకాడమిన్స్ ఇండస్ట్రియల్ ప్రొఫెషనల్స్, విద్యావేత్తలు మరియు పరిశ్రమ నిపుణుల కోసం ఆలోచనల మార్పిడి చేసుకోవడానికి ఇంజనీరింగ్ మరియు మేనేజ్‌మెంట్ సైన్సు రంగాల్లో తాజా పురోగతి చర్చించడానికి వేదికను అందించడమే లక్ష్యంగా పెట్టుకొని ఈ సంవత్సరం ఈ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ కు 9 ప్రజెంటేషన్స్ హైబ్రిడ్ మోడ్‌లో ఇవ్వడం జరిగింది. థీమ్ సుస్థిర భవిష్యత్ కోసం ఆవిష్కరణలు, స్థిరమైన అభివృద్ధిని నడపడంలో ఆవిష్కరణల ప్రాముఖ్యతను తెలియజేస్తుందని వక్తల ముఖ్య



ఉద్దేశాన్ని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ రీసెంట్ ట్రెండ్స్ ఇన్ ఇంజనీరింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సైన్స్ పై ఇ ంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఊటుకూరి శేషారత్నకుమారి, అన్ని ఇంజనీరింగ్ బ్రాంచ్‌ల విభాగాధిపతులు , అధ్యాపకులు పాల్గొన్నారు.

### కల్వర్టు నిర్మాణం చేపట్టడం పట్ల ఎమ్మెల్యేకు ధన్యవాదాలు



పెనుబల్లి రూరల్, మార్చి 12, (ప్రభాతవార్త)
మండల పరిధిలోని భవన్నపాలెం, బుర్గుగూడెం నుండి లంకపల్లి వెళ్ళే ప్రధాన రహదారిపై భవన్నపాలెం శ్రీ ఆంజనేయస్వామి ఆలయం దగ్గర గత ప్రభుత్వ నిర్లక్ష్యం మూలాన వర్షాకాలం మురుగు నీరు నిలిచి, రోడ్డు పూర్తిగా పాడైంది. దీంతో పదుల సంఖ్యలో వాహనాలు అదుపు తప్పి గుంతలో పడిపోయిన సంఘటనలున్నాయి. ఈ విషయాన్ని గత ప్రభుత్వంలో అధికారులు, నాయకుల దృష్టికి తీసుకెళ్ళినా ఫలితం లభించలేదు. మహాశివరాత్రి సందర్భంగా ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయిని కలిసి పరిస్థితిని వివరించగా తక్షణమే స్పందించి అధికారులతో మాట్లాడి యుద్ధప్రాతిపదికన కల్వర్టు నిర్మాణం చేపట్టి, మహాశివరాత్రికి పూర్తి చేయటం పట్ల, గ్రామాభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే రాగమయికి గ్రామస్థులు ధన్యవాదాలు తెలిపారు.

### సీసీ రోడ్డు పనులు ప్రారంభం



పెనుబల్లి రూరల్, మార్చి 12, (ప్రభాతవార్త)
మండల పరిధిలోని వియం.బంజర్ గ్రామ పంచాయితీ పరిధిలో కొత్తగూడెం రోడ్డు నందు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గ్రామపంచాయితీకి మంజూరు చేసిన సీసీ రోడ్డు పనులు మంగళవారం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు, గ్రామకాంగ్రెస్ నాయకులు, టిడిపి అభిమానులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

### రాథోని ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించిన అధికారులు

పెనుబల్లి రూరల్, మార్చి 12, (ప్రభాతవార్త)



మండలంలోని రాథోని ఎత్తిపోతల పథకం ద్వారా పెనుబల్లి గ్రామంలో సుమారు 3 వేల ఎకరాల ఆయకట్టు సాగులో ఉంది. పెనుబల్లిలోని కొంత మేరా పైప్‌లైన్ పూడిక పేరుకుపోవడంతో సుమారు 200 ఎకరాలకు సాగునీటి సరఫరా ఆగిపోయింది. పెనుబల్లి రైతులు స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ దృష్టికి సమస్యను తీసుకెళ్ళగా స్పందించిన ఎమ్మెల్యే మరమ్మత్తు పనులు చేపట్టాలని, రైతులకు నీరందేలా చేయాలని అధికారులకు సూచించడంతో మంగళవారం ఇరిగేషన్ జేఈ కిరణ్‌కుమార్, డిఈ శ్రీనివాసరెడ్డి ఆయకట్టు ప్రాంతంలో పూడికతో కూరుకుపోయిన పైప్‌లైన్ ప్రదేశాన్ని పరిశీలించి, త్వరితగతిన మరమ్మత్తులు చేపడతామని రైతులకు హామీ ఇచ్చారు. రైతులకు హామీ ఇవ్వడంతో రైతులు సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే మట్టా రాగమయికి దయానంద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

### సికింద్రాబాద్‌కు గ్రామ సమాఖ్యలు

కల్లూరు, మార్చి 12, (ప్రభాతవార్త)
కల్లూరులోని ఉషోదయ మండల సమాఖ్యకు సంబంధించిన గ్రామ సమాఖ్యలు, బిఓఎలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, సీసీలు, ఏపిఎంల ఆధ్వర్యంలో మంగళవారం ఆర్టిసి బస్సులో కల్లూరు నుండి సికింద్రాబాద్‌కు తరలివెళ్ళారు. మహిళా శక్తి పేరుతో మహిళలకు వడ్డీలేని ఋణాలు గ్రామ సమాఖ్యలోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు భీమా సౌకర్యం పథక ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వీరు తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వెంకట్రామారావు, సీసీలు, గ్రామ సమాఖ్యలు తదితరులు తరలివెళ్ళిన వారిలో ఉన్నారు.

## మాజీ మంత్రి ఈటలను సన్మానించిన భట్టు



కామేపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:
మాజీ మంత్రి,మల్కాజగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి, తెలంగాణ ఉద్యమ నేత ఈటెల రాజేందర్‌ను ఎస్టీ మోర్చా రాష్ట్ర అధికారి ప్రతినిధి భట్టు నాగేశ్వరరావు మంగళవారం కలిసి ఘనంగా సన్మానించారు భట్టు నాగేశ్వరరావు మాట్లాడుతూ.... ఈటెల రాజేందర్‌ను మల్కాజగిరి ప్రజలందరూ ఆశీర్వదించి పార్లమెంట్‌కు పంపించి తీరుతామని ఈటెల గెలుపుకు ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి విజయ దుందుబి మ్రోగించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో హరిజన గిరిజన బహుజనులందరినీ కలుపుకొని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వాన్ని బలపరచి రానున్న పార్లమెంట్ ఎన్నికలలో అత్యధిక సీట్లను కైవసం చేసుకునే విధంగా ప్రతి ఒక్కరం కృషి చేయాలని కోరారు.౨ రాజేందర్ భట్టు నాగేశ్వరరావును ఉద్దేశిస్తూ గత శాసనసభ ఎన్నికలలో ఇల్లందు నియోజకవర్గం నుండి టికెట్ ఆశించి అధిష్టానం అభిప్రాయం మేరకు విరమించుకున్న నాయకుడు నాగేశ్వరరావుని అందుకే పార్టీ వారికి తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా గుర్తింపు నిచ్చిందని పార్టీలో సముచిత స్థానం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు సుధాకర్ నాయక్,జిల్లా వైస్ ప్రెసిడెంట్ వెంకట్‌నాయక్,మండల నాయకులు గోపి నాయక్,నాయకులు చందర్ నాయక్, మెడ్చల్ బూత్ కమిటీ నాయకులు జగదీష్, బీజేపీ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిఫై టీచర్లు ఉన్నా ప్రైవేట్ పాఠశాలలకు పిల్లలు ఎందుకు వెళుతున్నారో ఆత్మపరిశీలన చేసుకోండి

**- ఉపాధ్యాయుల సమీక్షా సమావేశంలో ఎంపిడిఓ చంద్రమౌళి ఆవేదన**



తల్లాడ, మార్చి 12, ప్రభాతవార్త
ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిఫై టీచర్లు ఉన్న ప్రైవేట్ పాఠశాలలకు పిల్లలు ఎందుకు వెళుతున్నారని ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి ప్రశ్నించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల హెచ్‌ఎంలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెరుగైన విద్యా విధానం పట్ల ఉపాధ్యాయులు అవగాహన పెంపొందించుకోవాలని, విద్యార్థుల భవిష్యత్తులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందనే విషయాన్ని మరిచిపోవద్దని అన్నారు. పేద విద్యార్థుల తల్లిదండ్రులు సైతం ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిఫై టీచర్లు బోధిస్తారనే విషయం తెలిసినా ఎందుకు ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలను చేర్పిస్తున్నారనే విషయంపై ఉపాధ్యాయులు ఆత్మపరిశీలన చేసుకోవాలని కోరారు. పాఠశాలల్లో రాబోయే విద్యా సంవత్సరానికైనా పిల్లల హాజరు శాతం తక్కువగా ఉంటే ఉపాధ్యాయులు స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చే విధంగా చొరవ చూపాలని కోరారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు సెలవులు పెట్టదలుచుకుంటే ముందస్తు అనుమతి తీసుకుని సెలవులు పెట్టాలని ఆదేశించారు. అలాగే మండలంలో ఎఫ్‌ఎల్ం పథకంకు అమలు జిల్లా స్థాయిలో గుర్తింపు ఉందని సంబంధిత టీచర్లను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తామని ఉపాధ్యాయులుగా మీ కర్తవ్యం కూడా సమర్ధవంతంగా పాఠశాలలకు వెళ్ళి విద్యాబోధన చేయాలని కోరారు. ఇంకుడు గుంతల నిర్మాణం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించడం కోసం ఆయా పాఠశాలల ఆవరణలో ఈ వేసవిలోనే ఇంకుడు గుంతలు నిర్మించాలని అలాగే భవనాలపై నుంచి వృధాగా వెళ్ళే నీటిని కూడా భూములలో ఇంకే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎన్. దామోదర ప్రసాద్, పలువురు హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం పట్ల హర్షం




భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సమావేశంలో మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం తెలపడంతో మున్నూరు కాపు సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఉన్న మున్నూరు కాపులందరి తరుపున రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవన్నపటేల్ సారధ్యంలో మున్నూరు కాపు రాష్ట్ర కార్యవర్గం రాష్ట్రం మొత్తం తిరిగి మున్నూరు కాపుల సమస్యలపై అధ్యయనం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోని మున్నూరు కాపుల సమస్యలపై ఎమ్మెల్యేలు, మంత్రులను కలిసి వినతిపత్రాలు సమర్పించి మున్నూరు కాపు కార్పొరేషన్ సాధించడంలో కొండ దేవయ్యపటేల్ విజయం సాధించారని భద్రాద్రికొత్తగూడెం జిల్లా మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షుడు డా.పిన్నింటి రాజశేఖర్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని మున్నూరు కాపు సంఘ సభ్యులందరూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, ప్రభుత్వ విఫ్ ఆది శ్రీనివాస్‌కు, సహచార క్యాబినెట్ మంత్రులకు, మున్నూరు కాపుల తరుపున పోరాడినటువంటి మున్నూరు కాపులందరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా బాణాసంచా కల్చి, మిఠాయిలు పంచుకుని సంబురాలు చేసుకున్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత

తల్లాడ, మార్చి 12, ప్రభాతవార్త
ఆటోలో తరలివెళుతున్న రేషన్ బియ్యాన్ని ఎస్సై కొండలరావు పట్టుకుని సివిల్ సప్లై అధికారులకు అప్పగించారు. మల్లవరం నుండి వ్యాన్‌లో బియ్యం తరలిస్తున్నారనే సమాచారం రావడంతో పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు సివిల్ సప్లై అధికారులు పంచనామా నిర్వహించారు.

## మంచి నీటి బోరుకు మరమ్మత్తులు



తల్లాడ, మార్చి 12, ప్రభాతవార్త
మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామ సమీపంలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న తాగునీటి బోరుకు నీలాద్రి దేవస్థాన డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి మరమ్మత్తులు చేయించారు. బోరు చుట్టూ నీరు నిల్వ ఉండటంతో దోమలు, ఈగలు స్వైర విహారం చేస్తున్నాయి. నిత్యం ఈ బోరు నుండి తల్లాడలోని గొల్లగూడెం రూట్లో ఉన్న కాలనీ ప్రజలతో పాటు గొల్లగూడెం గ్రామస్థులు తాగునీటిని వాడుతూ ఉంటారు. ఈ నేపథ్యంలో ఆ బోరు చుట్టూ పిచ్చి మొక్కలు, నిల్వ ఉన్న నీరు ఆగిపోవడంతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సమస్యను నాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా స్పందించిన ఆయన ప్రొక్లెయిన్ సహాయంతో మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా స్థానికులు ఆయనకు అభినందనలు తెలిపారు.




## సంకల్పసభకు బయలుదేరి వెళ్ళిన బిజేపి శ్రేణులు



నేలకొండపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:
హైదరాబాద్ నగరంలోని ఎల్‌బి స్టేడియం నందు జరిగే బిజేపి సంకల్ప సభకు ముఖ్యఅతిధిగా విచ్చేస్తున్న కేంద్రహోమ్‌శాఖ మంత్రి అమిత్‌షా
పాల్గొనన్ను సభకు మంగళవారం నేలకొండపల్లి నుంచి బిజేపి శ్రేణులు భారీ సంఖ్యలో బస్సులలో బయలుదేరి వెళ్ళారు. హైదరాబాద్‌కు బస్సులలో బయలుదేరి వెళ్తున్న బిజేపి శ్రేణుల బృందంకు బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ జండా ఊపి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, బిజేపి రాష్ట మైనార్టీమోర్చా కార్యవర్గ సభ్యుడు షేక్.షరీఫుద్దీన్, బిజేపి జిల్లా నాయకులు కోటి హనుమంతరావు, బిజేపి మండల ప్రధాన కార్యదర్శులు పాగర్తి సుధాకర్, సూరేపల్లి జ్ఞానరత్నం, మండల బిజేపి నాయకులు మీగడ గోపి, సయ్యద్ మోహినుద్దీన్, బాజా రామకృష్ణ, మన్నె రాధాకృష్ణ, తోగాటి నాగాచారి, కందరబోయిన వెంకటరమణ, గెల్లా చక్రపాణి, కందరబోయిన గోపి, అల్లు కృష్ణారావు, రమావత్ దేవల, సామినేని మురళీ, ఉడుం కాషయ్య పాల్గొన్నారు.

## పైనంపల్లి స్మశాన వాటిక స్ధలం పై సర్వే

నేలకొండపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:



పైనంపల్లి గ్రామంలో స్మశాన వాటిక స్ధలం ఆక్రమణకు గురైందని ఆగ్రామస్తులు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఫిర్యాదు చేసారు. దీంతో మంత్రి శ్రీనివాసరెడ్డి సర్వే చేయాలని రెవెన్యూ అధికారులను ఆధేశించారు. మండల సర్వేయర్ వెంకన్న మంగళవారం పైనంపల్లి స్మశాన వాటిక స్ధలం పై సర్వే నిర్వహించారు. సర్వే నివేధికను తహసీల్దార్‌కు అందచేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యడవల్లి సైదులు, యడవల్లి నాగరాజు, కుక్కల సామేలు, చింతా వాసు,ఒడ్డిమళ్ళ వెంకటరెడ్డి, దర్గాప్రసాదు, షేక్.సైదులు, ఆవుల వెంకయ్య, తిరుపయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో అగ్రస్ధానానికి ఎదగాలి





నేలకొండపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:
మహిళలు అన్ని రంగాలలో అగ్రస్ధానంకు ఎదగాలని ప్రముఖ న్యాయవాది వనం కృష్ణవేణి వెల్లడించారు. చట్టాల పట్ల అవగాహన కల్గి ఉండాలని ఆమె చెప్పారు. మంగళవారం ఇక్కడ అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలకు హజరైన ఆమెతోపాటు నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి, ప్రకృతి వైద్యులు డాక్టర్ రామచందర్‌రావులు ప్రసంగించారు. అంతకు ముందు మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందచేసారు. భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పాలడుగు పూర్ణచంద్రప్రసాదు, కార్యదర్శి కార్యదర్శి యలమద్ది లెనిన్, కోశాధికారి తెల్లగొర్ల చిన్నలింగస్వామి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి సేవా మండలి అధ్యక్షురాలు, క్యాంప్ ఛైర్మన్ మచ్చ రేణుక, భక్తరామదాసు సర్వీస్ సొసైటీ సభ్యులు పచ్చ తిరపతయ్య,గెల్లా జగన్‌మోహన్‌రావు, మచ్చ రఘుపతిరావు, వల్లంచెట్ల భాస్కరరావు, సిహెచ్.భాస్కరరెడ్డి, వెంకటరామారావు తదితరులు పాల్గొన్నారు.



## మనోహరంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం మనోహరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్ధపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణం జరుగు తున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్ను లారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించి పోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మ యత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# ఈ ఏడాదిలో సింగరేణి ఆధ్వర్యంలో 1900 ఉద్యోగాల భర్తీ



- నూతన గనుల ఏర్పాటు కోసం ప్రత్యేక కృషి
- సింగరేణిలో బీసీ లైజన్ ఆఫీసర్ నియామకం
- సింగరేణి ద్వారా మరో 1600 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ల ఏర్పాటు
- హైదరాబాద్‌లో గెస్ట్‌హౌస్‌కు భూమిపూజ చేసిన డిప్యూటీ సీఎం భట్టి

కొత్తగూడెం, మార్చి 12 - ప్రభాతవార్త:

సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ముఖ్య ఉద్దేశంతో ఈ ఏడాదిలో సింగరేణి ఆధ్వర్యంలో దాదాపు 1900 ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన, ఆర్థిక ప్రణాళిక శాఖా మంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రకటించారు. ఇందులో భాగంగా గత వారంలో 489 ఉద్యోగాల నోటిఫికేషన్లు జారీ అయ్యాయని, మరో 1352 ఉద్యోగాల భర్తీకి అతి త్వరలో నోటిఫికేషన్లు విడుదల కానున్నట్లు ఆయన ప్రకటించారు. మంగళవారం హైదరాబాద్ బంజా రాహిల్స్‌లో నిర్మిం చనున్న సింగరేణి అతిథి గృహ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 134 ఏళ్ల చరిత్ర ఉన్న సింగరేణికి హైదరాబాద్‌లో గెస్ట్‌హౌస్ లేకపోవడం బాధాకరమని, కార్మికులు, అధికారులు ప్రయోజనార్థం రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి గజాల స్థలాన్ని కేటాయించిందని అన్నారు. సింగరేణి ప్రాంతానికి చెందిన తనకు ఈ అతిథి గృహానికి ప్రారంభించే అవకాశం ఉందని, నిజంగా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. సింగరేణి విస్తరణ చర్యల్లో భాగంగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో జైపూర్‌లో నిర్వహిస్తున్న ప్రస్తుత 1200 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ల ప్రాంగణంలో త్వరలో 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎండీ బలరాం నాయక్, మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మీ, కోల్‌బెల్టు ఎమ్మెల్యేలు వివేక్, వినోద్, మక్కన్‌సింగ్ రాజ్ ఠాకూర్, ప్రేంసాగర్‌రావు, మాజీ ఎంపీ అజారుద్దీన్, ప్రాతినిధ్య సంఘం నాయకుడు జనక్ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**- జిల్లా న్యాయ సేవాధికార కార్యదర్శి భానుమతి**

కొత్తగూడెం లీగల్, మార్చి 12 - ప్రభాతవార్త:



జిల్లా కోర్టులో ఈ నెల 16వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వి నియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వారి మీద కానీ, మీ బందువుల మీద కానీ ఏమైనా కేసులు ఉంటే వాటిని కాంప్రమైజ్ రాజీ చేసుకోవచ్చని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, సివిల్ కేసులు, చీటింగ్ కేసులు, చిట్‌ఫండ్ కేసులు, భూతగాదాల కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న చోరీ కేసులు, ట్రాఫిక్ చలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్‌కేసులు, కుటుంబ తగాదాలు, బ్యాంకు కేసులు తదితర వాటిని ఈ లోక్ అదాలత్‌లో రాజీ చేసుకొని పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అదనపు కలెక్టర్‌ను కలిసిన ఉద్యోగులు

కొత్తగూడెం, మార్చి 12 - ప్రభాతవార్త:



జిల్లా రెవెన్యూ నాల్గవ తరగతి ఉదోనయగుల సంఘం ఆధ్వర్యంలో నూతన అదనపు కలెక్టర్ రెవెన్యూగా బాధ్యతలు చేపట్టిన వేణుగోపాల్‌ను మర్యాద పూర్వ కంగా కలిశారు. రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అజ్మీరా రాంరవి, ఉపాధ్య క్షుడు నరసింహారావు, సెక్రటరీ శేఖర్ మస్తాన్, భరత్, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, లచ్చన్న, ప్రకాష్, కన్యావతి, మౌలానా, శివ, గౌతమ్, కుమారి, తాజుద్దీన్, బాలాజీలు పుష్పగుచనచం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లాలో స్వీప్ కార్యాచరణ పకడ్బందీగా అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**

ఖమ్మం,మార్చి12, ప్రభాతవార్త:-

జిల్లాలో స్వీప్ కార్యాచరణ పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు.మంగళవారం కలెక్టర్ నూతన కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో స్వీప్ కోర్ కమిటి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు అర్హత గల ప్రతి ఒక ్కరు ఓటు హక్కు పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఓటుహక్కుపై ప్రజల్లో విస్కృత ప్రచారం చేయాలని,ఓటు ప్రాముఖ్యత తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టి చైతన్యం తేవాలని అన్నారు.ఫ్లెక్సీలు,హోర్డింగ్స్‌లు ఏర్పాటు చేయాలని స్వచ్ఛతా ఆటోలు,శానిటేషన్ ఆటోల ద్వారా ప్రచారం చేయాలన్నారు.అట్టి పత్రాలపై తల్లిదండ్రుల సంతకాలు సేకరించాలని అన్నారు.హైస్కూల్ కళాశాలల్లో మాక్‌పోల్ చేపట్టి అవగాహన కల్పించాలన్నారు.క్విజ్ తదితర కాంపిటేషన్లు నిర్వహించాలని, ప్రతి ఉత్సవాల్లో ఓటు శీర్షికను చేర్చాలన్నారు.సెల్ఫీ పాయింట్స్ ఏర్పాటు చేయాలన్నారు. సి.విజిల్ డౌన్‌లోడ్ చేయించాలని ఇదివరకే డౌన్‌లోడ్ చేసుకున్న వారి మొబైళ్లపై సి.విజిల్ యాప్ ఉన్నది లేనిది పరిశీలించాలని అన్నారు. టిష్యర్ట్స్ ఎల్ఇడి వాహనాలు, మెసెజ్ బ్లాకుల ద్వారా విస్కృత ప్రచారం చేపట్టాలన్నారు. పట్టణాల్లో వాల్ పెయింట్స్ చేపట్టాలన్నారు.పర్యాటక ప్రాంతాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.ఎన్ఎస్ఎస్‌లను ప్రతి కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు.అర్హతగల ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందేలా,ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా చైతన్యం కల్పించాలని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్ నాయక్, ఖమ్మంనగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శసురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి కె.శ్రీరామ్,జిల్లా విద్యాదికారి సోమశేఖరశర్మ,కలెక్టరేట్ ఏవో అరుణ,సూపరింటెండెంట్లు మదన్‌గోపాల్, రాంబాబు అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలి

**-మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 12 ః



విద్యార్థులు పట్టుదలతో చదువుకుని అత్యధిక మార్కులు సాధించి సింగరేణికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచం దర్ అన్నారు. ఆయన మంగళ వారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ సింగరేణి హైస్కూల్ నందు 10వ తరగతి విద్యార్థుల విడ్కోలు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా సింగరేణి పాఠశాలలో ఉన్నత ప్రమాణాలు పాటిస్తుందన్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ విద్యతోపాటు వైజ్ఞానిక, సృజనాత్మకత ప్రతిభ వెలికి తీస్తుందన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణత జీవితానికి గొప్ప మలుపు అన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. పిల్లలు తల్లిదండ్రుల కలలను నిజం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు వి.కృష్ణయ్య, ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, హెచ్ఎం ఈజీఎస్ స్వరూపారాణి, ఆర్.కళ్యాణి, అనురాధ, కృష్ణబాబు, ఎక్సలెంట్ స్కూల్ కరస్పాండెంట్ యూసఫ్ షరీఫ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన డిసిసిబి చైర్మన్

**దొండపాటిని కాంగ్రెస్‌లోకి ఆహ్వానం**

**బిజేపి ఆరాచక ప్రభుత్వాన్ని గద్దె దింపాలని పిలుపు**

ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:-




డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఆయన బిఆర్ఎస్‌పార్టీకి చెందిన ఆయన మొన్నటి వరకు డిసిసిబి వైస్ చైర్మన్‌గా ఉన్నారు.అయితే ఇటీవల డిసిసిబి చైర్మన్‌గా ఉన్న కూరాకుల నాగభూషణం అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కొని పదవి నుంచి దిగిపోవడంతో వైస్ చైర్మన్‌గా ఉన్న దొండపాటి వెంకటేశ్వరరావు అధ్యక్షుడిగా నియమించిన విషయం తెలిసిందే.అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న దొండపాటి వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఆయనను జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో బిజేపి లాంటి మతతత్వ ఆరాచక ప్రభుత్వాన్ని గద్దె దించాలని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజారంజక పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని అన్నారు.తప్పుడు హామీలు ఇచ్చి పదేళ్ల అధికారం చలాయించిన బిఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పారని, ప్రజా సంక్షేమాన్ని కోరుకున్న నాయకులు నేడు పార్టీలో క్యూకడుతున్నారని తెలియజేశారు. రాష్ట్రంలో ఘోర పరాజయం పొందిన బిఆర్ఎస్ తన ఉనికి చాటుకోవడానికి బిజేపితో కలిసి చీకటి ఒప్పందం చేసుకొని పార్లమెంట్ ఎన్నికల్లో కలిసి పోటిచేయాలని ప్రయత్నిస్తున్నట్టు ఆరోపించారు.మోడీ కూడా ఎన్నో హామీలు ప్రకటించారని బయ్యారం ఉక్కు కర్మాగారం, గిరిజన యూనివర్శిటీలు,పసుపు బోర్డు వంటి ఎన్నో హామీలు ఇచ్చారని పదేండ్లు గడుస్తున్న ఏ ఒక్క హామీని నేరవేర్చలేదన్నారు.ఉన్న సంపదను బడా పారిశ్రామిక వేత్తలకు దోచిపెడుతూ దేశ ఆర్ధిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని ఆరోపించారు.బిజెపి బిఆర్ఎస్ చీకటి ఒప్పందాలను ప్రజలు పసిగట్టి కేంద్రంలో కూడా కాంగ్రెస్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.అనంతరం మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రతి హామీని నెరవేర్చి మళ్లీ ఓట్లు అడగాలనే ఉద్దేశ్యంతో నేడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,డిప్యూటి సిఎంలు మల్లు భట్టి విక్రమార్క ముందుకు పోతున్నారని స్పష్టం చేశారు.ఖమ్మం జిల్లాలో భట్టి విక్రమార్క పొంగులేటి శ్రీనివాసరెడ్డి,తుమ్మల నాగేశ్వరరావుల సారధ్యంలో పార్లమెంట్ ఎన్నికల్లో ఇతర స్దానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ మెజారిటీతో విజయం సాదించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు పిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, వడ్డే నారాయణరావు, జిల్లా మహిళా,కిసాన్,మైనారిటి అధ్యక్షులు దొబ్బల సౌజన్య,మొక్కా శేఖర్‌గౌడ్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు చోటాబాబా, కార్పొరేటర్లు,చావా నారాయణరావు, కమర్తపు మురళి,మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొంటె ముక్కల నాగేశ్వరరావు,మద్ది వీరారెడ్డి, గడ్డం వెంకటయ్య,ఏలూరి రవికుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## త్రివేణి విద్యార్ధి ప్రతిభకు ప్రధమ బహుమతి

ఖమ్మం విద్యావిభాగం,మార్చి12,ప్రభాతవార్త:-

భారతీయ తపాలాశాఖ నిర్వహించిన ధాయ్ అకార్ లెటర్ రైటింగ్ కాంపెయినలో భాగంగా ఎన్వోలెవ్ లెటర్ విభాగంలో త్రివేణి పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్ధిని బి.ఆరాధ్య ఖమ్మం సర్కిల్ స్దాయిలో ప్రథమ బహుమతి గెలుచుకొంది.ఇందుకు గాను విద్యార్ధిని రూ.25000/-లు నగదు బహుమతి,ప్రశంసాపత్రం అందుకున్నది.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్ధినిని అభినందించారు.పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ ఇలాంటి ఇంకెన్నో విజయాలను అందుకోవాలని చిన్నారిని ఆశీర్వదించారు.పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విజేతలైన మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి,త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీ కృష్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న,ముస్తఫా, ఆశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.